WANTED

జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.

తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా
మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో
పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/
జిల్లా స్టాఫ్ రిపోర్టర్ /మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంంది.
అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు..
ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.

సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana

విశ్వ వారధి

తెలుగు దిన పత్రిక

www.varadhinews.com

సంపుటి : 1
సంచిక : 57
శనివారం
02.11. 2024

# ఒక్క అంగుళం భూమిని వదులుకోం

## సైనిక దళాన్ని బలోపేతం చేస్తున్నాం

## అత్యాధునిక సైనిక జబితాలో చేర్చుతున్నా : ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** భారత్–చైనా సరిహద్దులో బలగాల ఉపసంహరణ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతమున్న కేంద్ర ప్రభుత్వం దేశానికి సంబంధించిన ఒక్క అంగుళం భూమి విషయంలో కూడా రాజీపడబోమని ఆయన వ్యాఖ్యానించారు. “21వ శతాబ్దపు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మనం మన సైన్యాలను, మన భద్రతా దళాలను ఆధునిక వనరులతో బలోపేతం చేసుకుంటున్నాం. ప్రపంచంలో అత్యాధునిక సైన్యాల జాబితాలో చేర్చుతున్నాం. ఈ ప్రయత్నాలకు ఆధారం రక్షణ రంగంలో స్వావలంబన” అని నరేంద్ర మోదీ అన్నారు. గుజరాత్‌లోని కచ్‌లో ఉన్న సర్ క్రీక్ ప్రాంతంలోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, వైమానిక దళ సిబ్బందితో ఇవాళ (గురువారం) ఆయన దీపావళిని జరుపుకున్నారు.

మిగతా 2 లో

# అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

- ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే
- బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు

భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది.



10 లో..

## ఏం ఉద్ధరించారని పాదయాత్ర

కేటీఆర్ ప్రకటనపై మండిపడ్డ బండి సంజయ్



2 లో..

## వికారాబాద్ జిల్లాలో దారుణ ఘటన

మైనర్ బాలికపై నలుగురు మైనర్ల లైంగికదాడి



2 లో..

## జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

చేవెళ్ల ఎక్సైజ్ విచారణకు రాజ్‌పాకాల హాజరు



2 లో..



# విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం

## సంక్షేమ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంపు

- పది రోజుల్లో అమల్లోకి తేవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ మల్లు రవి, మంత్రి సీతక్క ఎమ్మెల్యేలు

**హైదరాబాద్, నవంబర్ 1 :** రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాలు, వసతిగృహాల విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారాన్ని అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పది రోజుల్లో విద్యార్థులకు కొత్త డైట్ అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ మేరకు మార్పులు, చేర్పులు చేయాలని అధికారులకు స్పష్టంచేశారు.

మిగతా 2 లో

## గురుకుల విద్యార్థులకు దీపావళి కానుక

- గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్ :** తెలంగాణలో గురుకులాలకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెరిగాయి. 40శాతం మేర పెంచినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40శాతం పెంచారని గుర్తు చేశారు. శుక్రవారం సచివాలయంలో మంత్రి సీతక్క మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40శాతం చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

- 2 లో

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

- రైతులను నట్టేట ముంచి.. డైవర్షన్ పాలిటిక్స్
- వ్యతిరేతను ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ఆలోచన
- అవసరమైతే పాదయాత్ర చేస్తామన్న కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 1 :** ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందని, రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందిన విపక్ష బిఆర్ఎస్ భావిస్తోంది. దీనిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లాలని నిర్ణయించింది. ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా కెటిఆర్ పాదయాత్ర ఆలోచన చేస్తున్నారు. అలాగే కార్యకర్తల ఆకాంక్షల మేరకు భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.

మిగతా 2 లో

# త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఔట్

- తెలంగాణకు కొత్త సీఎం రాబోతున్నాడు
- బిజెఎల్పీ నేత ఏలేటి సంచలన వ్యాఖ్య



**హైదరాబాద్, నవంబర్ 1 :** త్వరలోనే సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడం ఖాయం అని బీజేఎల్పీ నాయకుడు యేలేటి మహేశ్వర్ రెడ్డి జోస్యం చెప్పారు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలలో ఎవరో ఒకరు ముఖ్యమంత్రి అవుతారని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆ పార్టీ నేతలపై యేలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డికి అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. 2025 జూన్ నుంచి డిసెంబర్‌లోగా తెలంగాణకు కొత్త ముఖ్యమంత్రి రాబోతున్నారని జోస్యం చెప్పారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల అంశం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారిందన్నారు. కాంగ్రెస్ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌కు టచ్‌లో ఉన్నారని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు.

మిగతా 3 లో



## కాంగ్రెస్ కమిషన్‌లా బిసి కమిషన్

- కమిషన్ విచారణకు హాజరైనా సమయమివ్వలేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శలు

3 లో..

## ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహం ధ్వంసం

ముంబై వాసి సల్మాన్ సలీమ్ అరెస్ట్

3 లో..

# ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయే ప్రభుత్వం

- నాసిరకం మద్యం అమ్మితే చర్యలు తప్పవు
- మహిళలకు ఉచిత దీపంతో మేలు చేయాలన్న సంకల్పం
- డబ్బులు కట్టకుండానే సిలిండర్ ఇచ్చేలా ఆలోచన చేస్తున్నాం
- ఉచిత దీపం పతకం ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**శ్రీకాకుళం, నవంబర్ 1 :** ఉచితంగా ఇసుక ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఎన్డీయే ప్రభుత్వం అని సిఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు కింద అరెస్టు చేస్తామని కూడా హెచ్చరించారు.. మా హయాంలో నాసిరకం మద్యం ఉండదు. బెల్టు షాపులు ఉండవు. బెల్టు షాపులు పెడితే బెల్టు తీస్తానని కూడా హెచ్చరించారు. కనీవినీ ఎరుగని విజయాన్ని అందించిన



మిగతా 3 లో



## ఒక్క అంగుళం భూమిని వదులుకోం

(మొదటిపేజీ తరువాయి)

“నేడు అభివృద్ధి చెందిన దేశంగా అవతరించడమే లక్ష్యంగా వేగంగా ముందుకు సాగుతున్న వేళ మీరందరూ (సైనికులు) ఈ కలల రక్షకులు” అని మోదీ అన్నారు. కాగా తూర్పు లడఖ్ దగ్గర చైనా-భారత్ బలగాల ఉపసంహరణ ప్రక్రియ దాదాపు పూర్తవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా సరిహద్దు పర్యాటకం జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని, దీని గురించి పెద్దగా చర్చించలేదని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎప్పటిలాగానే ఈ సంవత్సరం కూడా దీపావళి పండగను సైనికుల మధ్య జరుపుకున్నారు. ఇందుకోసం ఆయన గురువారం గుజరాత్‌లోని కచ్ఛ్‌లో సర్ క్రీక్‌లోని లక్కీ నాలా వద్ద బీఎస్ఎఫ్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సిబ్బందిని కలిశారు. ఆర్మీ యూనిఫాం ధరించి సైనికులతో గడిపారు. అక్కడున్న సైనికులకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సైనికులకు స్వీట్లు పంచిపెట్టారు.

# ఏం ఉద్ధరించారని పాదయాత్ర

### కేటీఆర్ ప్రకటనపై మండిపడ్డ బండి సంజయ్



**కరీంనగర్, నవంబర్ 1 :** ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తారంటూ కెటిఆర్‌పై కేంద్రమంత్రి బండి సంజయ్ ఘాటు విమర్శలు చేశారు. పదేళ్ల పాలనలో ఏం ఒరగబెట్టారని నిలదీసారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించగా... ఈ వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందిస్తూ విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా మండిపడ్డారు. బండి సంజయ్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తా అనడానికి సిగ్గు ఉండాలన్నారు. ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తా అంటున్నవ్ కేటీఆర్ అని ప్రశ్నించారు. ‘మేం పాదయాత్ర చేస్తే దాడులు చేశారు. ముందు కేసీఆర్‌ను ఫామ్ హౌస్ నుంచి బయటకు రమ్మను. తాగి, తింటూ కేసీఆర్ ఎంజాయ్ చేస్తున్నాడు. నాయకుడు లేని నావ బీఆర్ఎస్. కేటీఆర్‌ను జనం ఛీధరించుకుంటున్నారు‘ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేశామని పాదయాత్ర చేసే దమ్ము కాంగ్రెస్‌కుఉందా అని కూడా ప్రశ్నించారు. రైతుభరోసా ఉందో లేదో తెల్వదని. బోనస్ ఇస్తారో లేదో చెప్పరని మండిపడ్డారు. 29 జీవోను రద్దు చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఏడాది పాలనలో ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం రద్దు చేస్తున్నారన్నారు. దీపావళికి ఏవో బాంబులన్నారని.. ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే.. స్కాముల స్నీ ఏమయ్యాయో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాగా.. తెలంగాణ వ్యాప్తంగా పాదయాత్ర చేయాలని మాజీ మంత్రి కేటీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని ఆయన చెబుతున్నారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ప్రజలతో కేటీఆర్ స్పష్టం చేశారు. బిజెపి ఈ ప్రకటనపై ఘాటుగానే స్పందిచింది.

# జన్వాడ ఫామ్‌హౌజ్ కేసు

### చేవెళ్ల ఎక్సైజ్ విచారణకు రాజ్‌పాకాల హాజరు



**హైదరాబాద్, నవంబర్ 1 :** తెలంగాణలో కాకరేపిన జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దూకుడు పెంచారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఆధారాలు సేకరించిన చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగానే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో కీలక నిందితులైన కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిలను శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు విచారిస్తున్నారు. రాజ్ పాకాల ఇంట్లో జరిగిన పార్టీలో డ్రగ్స్ కోణాలపై అరా తీస్తున్న పోలీసులు.. మరోవైపు విజయ్ మద్దూరి ఫోన్?కు సంబంధించి ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో ఇది వరకే మోకిలా పోలీసులు రాజ్ పాకాలను, విజయ్ మద్దూరి విడివిడిగా దర్యాప్తు చేశారు. దీనికి కొనసాగింపుగా శుక్రవారం చేవెళ్ల ఎక్సైజ్ పోలీసులు నిందితులను విచారిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం జన్వాడ పరిధిలో అక్టోబర్ 26న కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలకు చెందిన ఫామ్‌హౌస్‌లో పార్టీ జరిగింది. అనుమతి లేకుండా పార్టీ నిర్వహించడంతో పాటు ఫారిన్?లిక్కర్?వాడినందుకు ఎక్సైజ్ యాక్ట్ కింద కూడా కేస్సు ÷ల్?చేశారు. ఫామ్‌హౌస్‌లో నిర్వహించిన సోదాల్లో 12 ఫారిన్ లిక్కర్ బాటిల్స్.. ఢిల్లీ, మహారాష్ట్రకు చెందిన రెండు నాన్ డ్యూటీ లిక్కర్ బాటిల్స్.. 11 కేఎఫ్ బీర్లు.. 7.35 లీటర్లు టీజీ ఐఎంఎఫ్ఎల్ బాటిల్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు పెద్ద మొత్తంలో క్యాసినో కాయిన్స్, ప్లేయింగ్ కార్డ్స్ సీజ్ చేశారు. పార్టీలో 22 మంది పురుషులు,18 మంది మహిళలతో పాటు ఐదుగురు పిల్లలున్నట్టు పోలీసులు గుర్తించారు. 22 మందికి డ్రగ్స్?ర్యాపిడ్ టెస్ట్‌లు చేయగా ప్రముఖ వ్యాపారి విజయ్ మద్దూరి కొకైన్ తీసుకున్నట్లు నిర్ధారణయింది. ఎన్?డీపీఎస్?యాక్ట్ కింద కేటీఆర్? బామ్మర్ది రాజ్ పాకాల (50), విజయ్? మద్దూరి (55), ఫామ్?హౌస్?మేనేజర్? కార్తీక్?(30)పై మోకిలా పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో ఏ1గా రాజ్?పాకాల, ఏ2గా విజయ్?మద్దూరి, ఏ3గా కార్తీక్?ను చేర్చారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు రాజ్ పాకాల స్వయాన కేటీఆర్ బామ్మర్ది కావడంతో జన్వాడ ఫామ్ హౌస్ కేసు పొలిటికల్ టర్న్ తీసుకుంది. దీంతో పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని విచారణ ముమ్మరం చేశారు.

# ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ అన్నారు. ఎక్స్ వేదిగా నిర్వహించిన 'ఆస్క్ కేటీఆర్' క్యాంపెయిన్‌లో యూజర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. దేశంలోని అనేక పార్టీల నేతలు ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టడంతోపాటు, పార్టీలను బలోపేతం చేసేందుకు పార్టీ అధ్యక్షులు పాదయాత్రలు చేస్తున్నారు, మీరెప్పుడు చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఅర్ ఖచ్చితంగా తన పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కాంగ్రెస్ పాలన తెలంగాణకు ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ఉద్దేశం ఏమాత్రం లేదు. అందుకే అబద్దాలు, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నది. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేం. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్‌గా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరఫున పోరాడుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలన ఫ్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. నాలుగేండ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం పోవడం ఖాయమని కేటీఆర్ అన్నారు. అయితే కొత్త ప్రభుత్వానికి ప్రస్తుత సర్కార్ చేసిన నష్టం నుంచి తెరుకొని ముందుకు తీసుకుపోవడం అతిపెద్ద సవాలుగా మారుతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక ప్రగతి పూర్తిగా పతనమైందని చెప్పారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం వెనక్కి పోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆదాయ వనరులు నుంచి మొదలు వ్యవసాయ రంగం, అన్ని రంగాలు తిరోగమనంలో ఉన్నాయన్నారు. నిరుద్యోగిత పెరిగిందన్నారు. తెలంగాణ నుంచి అనేక కంపెనీలు వెనక్కి వెళ్లిపోతున్నాయని చెప్పారు. ఈ అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి ప్రణాళికలు ఉన్నాయో ఎవరికీ తెలియడం లేదన్నారు. కాంగ్రెస్ పాలన వలన జరుగుతున్న నష్టాన్ని పూడ్చుకోవడం అప్పుడప్పుడే సాధ్యం కాదు అన్నారు. కాంగ్రెస్ దళారీ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని కేటీఆర్ ఆరోపించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవడం, పంట కొనుగోళ్లపై ఆయన స్పందించారు. వానాకాలం వరికోతలు సాగుతున్నప్పటికీ.. రైతుబంధు, రైతుభరోసా ఊసే లేదని ఆక్షేపించారు. కనీసం పంట కొనుగోలు చేయడం లేదని.. దీంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అకాల వర్షాలకు చాలాచోట్ల కల్లాల్లో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిందని పేర్కొన్నారు. ఈ సీజన్లో 91 లక్షల 28 వేల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి.. అక్టోబర్ 28 వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. 'రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో చూడండి' అని వ్యాఖ్యానించారు. దళారులతో కుమ్మక్కైన కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేయడం లేదని.. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మిల్లుల కేటాయింపు జరగలేదని కేటీఆర్ విమర్శించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. కనీసం పండించిన చేసిన పంటను కొనుగోలు కూడా చేయడం లేదని.. ఫలితంగా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు చాలా చోట్ల కల్లాలలో, మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసి ముద్దయ్యిందని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 91.28 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామన్నారని.. అక్టోబర్‌లో నెలలో 8.16 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌరసరఫరాల శాఖ లక్ష్యంగా పెట్టుకుందని గుర్తు చేశారు. అక్టోబర్ 28 నాటికి వరకు 913 మంది రైతుల నుంచి కేవలం 7,629 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారని.. దాన్ని బట్టి రైతన్న అంటే ఎంత నిర్లక్ష్యమో ప్రజలు చూడాలన్నారు. దళారులతో కుమ్మక్కు అయిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం లేదని.. నేటి వరకు పూర్తి స్థాయిలో మిల్లుల కేటాయింపు జరగనేలేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు పంపాలో తెలియక.. ప్రారంభించిన ఐకేపీ కేంద్రాల్లోను కొనుగోలు పక్రియ నిలిచిందన్నారు. రైతులు కల్లాల్లో కన్నీళ్లు పెడుతుంటే... ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాత్రం డైవర్షన్ పాలిటిక్స్‌లో బిజీబిజీగా ఉన్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు శాపంగా మారిందని ఆయన అన్నారు. ప్రస్తుత పాలన ఫ్రం దిల్లీ, టూ దిల్లీ, ఫర్ దిల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో జరిగిన పతనం నుంచి తెలంగాణ కోలుకోవడం అసాధ్యమని చెప్పారు. ప్రజలపక్షాన కొట్లాడటమే ప్రస్తుతం తమముందున్న బాధ్యత అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో భారాస తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. ‘పార్టీ కార్యకర్తలు అంతా కోరుతున్నందున కచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా విస్తృతస్థాయి పాదయాత్ర నిర్వహిస్తానని అన్నారు. కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. పార్టీకీ మార్గదర్శనం చేస్తున్నారు. పార్టీ నేతలపై వేధింపులు,అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. మా సోషల్ మీడియా వారియర్లు అద్భుతంగా పని చేస్తున్నారని కేటీఆర్ తెలిపారు. తాము అధికారంలో ఉన్న పదేండ్లలో ఏనాడూ ఇతరుల కుటుంబ సభ్యులను రాజకీయ అంశాల్లోకి లాగలేదు. దాదాపు రెండు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో కుటుంబ సభ్యులను అవహేళన చేసి మాట్లాడినప్పుడు, రాజకీయాలు వదిలేయాలన్నంత భావోద్వేగానికి గురైన విషయాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కేవలం రాజకీయాల కోసం ఇతరుల కుటుంబ సభ్యులను ఎందుకు లాగుతారో అర్థంకాదని, ఈ విషయం తనకు అత్యంత బాధ కలిగిస్తుందన్నారు. నీచమైన రాజకీయాల కోసం తన కుటుంబాన్ని లాగుతున్న ముఖ్యమంత్రి పైన, ఆయన వందిమాగదుల పైన ప్రజల మద్దతుతో పోరాటం చేస్తానని చెప్పారు. చెరువుల సంరక్షణ పేరుతో ప్రభుత్వం పేపర్ మీద గొప్పలు చెబుతున్నప్పటికీ అసలైన ఎజెండా అవినీతి మాత్రమే. మూసీ బ్యూటిఫికేషన్‌కి తాము వ్యతిరేకం కాదు. కానీ మూసీ లూటిఫికేషన్‌కి వ్యతిరేకం. మూసీ ప్రక్షాళణ దేశంలోనే అతిపెద్ది అవినీతి స్కాం అవుతుంది. హైడ్రా కేవలం కొందరిని మాత్రమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తుంది. ఇప్పటిదాకా ఒక్క పెద్ద బిల్డర్‌ని కూడా హైడ్రా ముట్టుకోలేదు. కేవలం పేదలను మధ్యతరగతి ప్రజలను మాత్రమే నిర్ధయగా దోచుకున్నదని కెటిఆర్ దుయ్యబటటారు.




# విద్యార్థులకు మెరుగైన పౌష్టికాహారం

(మొదటిపేజీ తరువాయి)

కాగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళాశిశు సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు, సాధారణ గురుకులాల్లో చదువుతున్న, ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచుతూ ఎస్సీ సంక్షేమశాఖ ఉత్తర్వులు జారీచేసింది. పెరిగిన డైట్‌ఛార్జీలు నవంబరు 1 నుంచే అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఈ ఛార్జీలు అమలయ్యేలా సంక్షేమశాఖల కమిషనర్లు, గురుకుల సొసైటీల కార్యదర్శులు వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. డైట్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచినందుకు బీసీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఎస్సీ సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, మైనార్టీ గురుకుల కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్ సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వసతిగృహాలు, సంక్షేమ గురుకులాల విద్యార్థులు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు చెబుతూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న డైట్‌ఛార్జీలు 2016-17లో పెంచినవని.. నిత్యావసరాలైన కూరగాయలు, వంటనూనెలు, చక్కెర, ఆహారధాన్యాలు, గ్యాస్ వంటివాటి ధరలు భారీగా పెరిగినందున డైట్‌ఛార్జీలు పెంచాల్సిన అవసరముందని ఎస్సీ సంక్షేమశాఖ కమిషనర్ 2022, 2023, 2024 సంవత్సరాల్లో ప్రభుత్వానికి తెలిపారు. కాగా 2024 జులై 18న చేసిన ప్రతిపాదనపై కొత్త ప్రభుత్వం ఉన్నతాధికారుల కమిటీని నియమించింది. ఈ కమిటీ గత ఏడేళ్ల నిత్యావసరాల ధరలు, నవోదయ విద్యాలయాల్లో అమలవుతున్న ధరలను పరిగణనలోకి తీసుకుని డైట్‌ఛార్జీలు 40%, కాస్మెటిక్‌ఛార్జీలు మార్కెట్ విలువ ప్రకారం పెంచాలని ప్రభుత్వానికి ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారు. దీపావళి పండగ రోజున (అక్టోబరు 31న) ఎస్సీ సంక్షేమశాఖ పెరిగిన ధరలు అమలుచేసేందుకు ఉత్తర్వులు జారీచేసింది. డైట్‌ఛార్జీలు పెంచుతూ సీఎం రేవంత్‌రెడ్డి తీసుకున్న నిర్ణయంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. మంత్రితో పాటు, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, సంజయ్ ఇతర నేతలు ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు కోసం డైట్, కాస్మెటిక్ ఛార్జీలు గణనీయంగా పెంచారని మంత్రి సీతక్క అన్నారు. ధరలు పెరుగుతున్నా గత భారాస ప్రభుత్వం డైట్ ఛార్జీలు పెంచలేదని దీంతో పిల్లలు అర్ధాకలితో ఉండాల్సి వచ్చిందని విమర్శించారు.

# గురుకుల విద్యార్థులకు దీపావళి కానుక

(మొదటిపేజీ తరువాయి)



పెంచిన చార్జీలు అందుకుబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్ధాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది, హాస్టల్ సిబ్బందిది అని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.డైట్ చార్జీలు ఏడేళ్లుగా, కాస్మోటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని మంత్రి సీతక్క మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో విద్యా వ్యవస్థ నాశనమైందని మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క విమర్శలు చేశారు. విద్యా శాఖకు కేసీఆర్ ప్రభుత్వం చేసింది శూన్యమని విమర్శించారు. విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని ఉద్ఘాటించారు. ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగాయని.. అందుకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ ఛార్జీలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచకపోవడంతో పిల్లలు అర్ధాకలితో ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లు కేసీఆర్ అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదని..తాగునీరు, మౌలిక వసతులు కల్పించలేదని ధ్వజమెత్తారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సీతక్క అన్నారు. డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందని వివరించారు.పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచిన సీఎం రేవంత్‌రెడ్డికు ధన్యవాదాలు తెలిపారు.

## టిజి ఆర్టీసీ మరో కీలక నిర్ణయం

### కార్గో సేవల విస్తరణపై దృష్టి

**హైదరాబాద్, నవంబర్ 1 :** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ మరో కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ నిర్వహిస్తున్న కార్గో సేవల ద్వారా బుక్ చేసుకున్న పార్సిళ్లను నేరుగా హోమ్ డెలివరీ చేయాలని నిర్ణయంచింది. దీపావళి పండగ సందర్భంగా అక్టోబర్ 31వ తేదీ నుంచి ఈ సేవలను ప్రారంభించింది. ఈ సేవలు రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి వచ్చాయని తెలిపింది. అలాగే ఈ సేవల ద్వారా బుక్ చేసుకునే పార్సిళ్లకు కేజీల బట్టి రుసుం వసూల్ చేస్తామని వివరించింది. కేజీ నుంచి ఐదు కేజీల వరకు రూ. 50. అలాగే కేజీ బరువు దాటిన నాటి నుంచి ఐదు కేజీల వరకు రూ. 60. ఐదు కేజీల నుంచి 10 కేజీల వరకు రూ. 65. పది కేజీలపై నుంచి 20 కేజీల వరకు రూ. 70. 20 కేజీలపై నుంచి 30 కేజీల వరకు రూ. 75 వసుల్ చేస్తామని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. కార్గో సేవలతో టీజీఎస్ఆర్టీసీకి మంచి లాభాలు వచ్చాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాగే ఈ కార్గో సేవల వలే... పార్సిళ్ల సేవలతో హోమ్ డెలివరీ చేస్తే.. సంస్థకు మరింత ఆదాయం వస్తుందని టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట మహాలక్ష్మి పథకం అమలు చేస్తుంది. ఈ పథకం వల్ల సంస్థకు నష్టం వస్తుందనే ప్రచారం ఉన్నా ప్రాచుర్యం పొందింది. ఈ క్రమంలో సంస్థ వివిధ మార్గాల్లో ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. అందులోభాగంగా పార్సిళ్లను హోమ్ డెలివరీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అలాగే వివిధ ప్రాంతాల నుంచి రాత్రి సమయంలో నగరానికి చేరుకునే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి సమస్యలు ఎదుర్కొనే వారు.. 040 69440000, టోల్ ఫ్రీ నెంబర్ 8008432929, 040-30102829 నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చని ఆర్టీసీ అధికారులు సూచిస్తున్నారు.

# వికారాబాద్ జిల్లాలో దారుణ ఘటన

### మైనర్ బాలికపై నలుగురు మైనర్ల లైంగికదాడి

**వికారాబాద్, నవంబర్ 1 :** వికారాబాద్ జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఎనిమిదో తరగతి చదవుతున్న 13 ఏళ్ల బాలికపై 4గురు మైనర్లు లైంగిక దాడికి పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ముబావంగా ఉన్న బాలికను తల్లిదండ్రులు ప్రశ్నించడంతో జరిగిన ఘోరాన్ని వివరించింది. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నలుగురు మైనర్లను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

# ప్రజా వ్యతిరేక విధానాలు ప్రశ్నిస్తే కేసులా

- మీ కేసులకు భయపడే ప్రసక్తి లేదు
- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్, నవంబర్ 1 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా తాను భయపడనని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కేసులతో తమను నియంత్రించ లేరని అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తమ నోరు మూయిస్తున్నారని ఫైర్ అయ్యారు. మంచి ప్రభుత్వం అంటే పేదల పక్షానా నిలబడాలని.. కానీ ఇక్కడ చెరువులు, నాలాల పేర్లు చెప్పి ఇళ్లను కూల్చివేస్తున్నారని.. ఇది ఎంతవరకు సమంజసం అని నిలదీశారు. కూలగొట్టిన ఇంటి స్థానంలో పేదలకు తిరిగి కొత్త ఇళ్లు కట్టివ్వాలని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే తమపై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కేసు నమోదైన వరద భాస్కర్ కుటుంబాన్ని తాము పలకరించడానికి వెళ్తే భాస్కర్ తల్లి కన్నీరు పెట్టిందని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తనను పోలీసులు చిత్రహింసలకు గురిచేశారని వరద భాస్కర్ తమకు చెప్పి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. వికలాంగుల ఇళ్లు కూల్చి వారిని రోడ్డుపై పడేశారని చెప్పారు. ఇప్పటికి ఇంకా చాలా ఇళ్లను కూలుస్తామని సీఎం రేవంత్‌రెడ్డి భయపెడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో సరైన వైద్యం అందడం లేదని అన్నారు. పేదలకు సరైన వైద్యం అందలేదని మంచి హాస్పిటల్ నిర్మాణం కోసం కేసీఆర్ ప్రభుత్వంలోనే ఆదేశాలు ఇచ్చానని శ్రీనివాస్ గౌడ్ గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమైన హాస్పిటల్‌ను పూర్తి చేయడం ఇప్పటికి ప్రస్తుత ఎమ్మెల్యేకు సాధ్యం కావడం లేదని చెప్పారు. ఇంజినీరింగ్ కాలేజీలు కూడా తమ హయాంలోనే ఇక్కడికి తీసుకువచ్చామని గుర్తుచేశారు. అసత్య ప్రచారాలతో తాము కాంగ్రెస్ నేతలను ఎన్నికల్లో ఓడించలేక పోయామని అన్నారు. న్యాయం చేయమని అడిగితే అక్రమ కేసులు బనాయిస్తురని శ్రీనివాస్ గౌడ్ ధ్వజమెత్తారు. జర్నలిస్టులకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇల్లు ఇచ్చామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో మహబూబ్‌నగర్‌ను చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోయారని అన్నారు.

ఎవరూ చెప్పారని పోలీసులు తనపై కేసులు నమోదు చేశారో చెప్పాలని నిలదీశారు. తాను కేసులు పెడితే భయపడే రకం కాదని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## త్వరలోనే సీఎం
# రేవంత్ రెడ్డి ఔట్

(మొదటిపేజీ తరువాయి)

జీవన్ రెడ్డి లాంటి సీనియర్ నేతలు సైతం రేవంత్ వైఖరిపై తీవ్ర ఆగ్రహంలో ఉన్నారన్నారు. యేలేటీ. కేరళలో ప్రియాంక గాంధీ నామినేషన్ వేసేటప్పుడు వెళ్లినా.. రేవంత్‌ను రాహుల్ గాంధీ కలవలేదన్నారు. ఢిల్లీలో మూడుసార్లు రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో.. ఖాళీగా తిరిగి వచ్చారన్నారు. దీనికి సంబంధించి పక్కా ఆధారాలు తన వద్ద ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి చెప్పుకొచ్చారు. మూసీ అంశాన్ని ఒరిజినల్ కాంగ్రెస్ మంత్రులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని బీజేఎల్పీ నేత వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని వారు తలు ఎప్పటికప్పుడు అధిష్టానానికి చెప్తున్నారని పేర్కొన్నారు. నేరుగా కొంత మంది, మెయిల్ల ద్వారా కొంతమంది, ఇతర మార్గాల ద్వారా మరికొంత మంది చేరవేస్తున్నట్లు మహేశ్వర్ రెడ్డి తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక భారీగా వసూళ్లకు పాల్పడుతున్నారని మంత్రులు, అధిష్టానం నమ్ముతుందని.. ఇది సాధారణ ప్రజల్లోకి సైతం చేరిందన్నారు. సెలక్షన్, కలక్షన్, కరప్షన్ అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధానమని కాంగ్రెస్ హైకమాండ్‌కు ఆధారాలతో సహా వెళ్లినట్లు తమకు పక్కా సమాచారం ఉందన్నారు. మూసీ, హైడ్రా మీద కాంగ్రెస్ అధిష్టానానికి అనేక అనుమానాలు ఉన్నాయని మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి.. వైఎస్ఆర్ కంటే ప్రమాదకరం అనే భావనలో కాంగ్రెస్ హైకమాండ్ ఉందన్నారు. రేవంత్ రెడ్డి సెల్ఫ్ ఎజెండా మీద మాజీ కేంద్ర మంత్రి పల్లం రాజు పూర్తి నివేదికను సోనియా గాంధీకి అందజేశారని అన్నారు. లక్షా యాభై వేల కోట్లతో మూసీ ప్రాజెక్టు అంశాన్ని పార్టీ అధిష్టానం వద్ద రేవంత్ రెడ్డి దాచిపెట్టారన్నారు. అనేక సందర్భాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పరస్పర విరుద్ధమైన ప్రకటనలు ఇచ్చారని బీజేఎల్పీ నేత గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మూసీకి లక్షా యాభై వేల కోట్లు అని చెప్తే.. భట్టి విక్రమార్క దాన్ని ఖండించారని గుర్తు చేశారు. మూసీ, హైడ్రాల అంశంలో భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిల వ్యాఖ్యలు ఒకలా ఉంటే.. సీఎం రేవంత్ మాత్రం మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు.

# ఉచితంగా ఇసుక ఇస్తున్న ఎన్డీయేే ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల కోసం అనునిత్యం కష్టడతాం అని అన్నారు. మహిళలు అన్ని వేళలా ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దీపం 2.0లో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈదుపురంలో ఏర్పాటు చేసిన ప్రజావేదికలో సీఎం మాట్లాడారు. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలవాలని చెప్పిన విషయం నాకు గుర్తుంది. గ్యాస్ సిలిండర్‌కు మీరు కట్టిన డబ్బు 48 గంటల్లో రిఫండ్ అయ్యేలా చూస్తాం. సిలిండర్‌కు డబ్బు కట్టే పనిలేకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. కట్టెల పొయ్యితో మహిళలు పడిన బాధలు నాకు తెలుసు. దీపం పథకం కింద సిలిండర్ ఇచ్చి మహిళల కష్టాలు తీర్చా. డ్వాక్రా సంఘాలకు మళ్లీ పూర్వ వైభవం తెస్తాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా మారుస్తాం అని అన్నారు. 64లక్షల మందికి పింఛను ఇస్తున్న ప్రభుత్వం మనదేనని గుర్తు చేశారు అన్ని రాష్ట్రాల కంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం అని అన్నారు. ఆర్థిక సమస్యలు ఉన్నా పథకాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం వద్ద డబ్బు లేదు.. ప్రజలకు అండగా ఉండాలనే మనసుంది. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు అండగా ఉన్నాం. పింఛను మొత్తాన్ని 3 నెలలకు ఒకసారి కూడా తీసుకోవచ్చన్నారు. పింఛను ఎవరు ఆపినా నిలదీయండి.. అది మీ హక్కు. పింఛను డబ్బును ఇంటి వద్దే గౌరవంగా ఇవ్వాలని ఆదేశించామని అన్నారు. ఇకపోతే అమరావతిని మళ్లీ పట్టాలపైకి ఎక్కించామని అన్నారు. అమరావతిని మళ్లీ గాడిలో పెట్టాం. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించింది. విశాఖను ఆర్థిక రాజధాని చేస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని చెప్పారు. పోలవరం కోసం రూ.990 కోట్లతో కొంత డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం. ఫేజ్-1 కింద కేంద్రం



రూ.12,500 కోట్లు ఇచ్చిందని అన్నారు. మొన్నటి ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు రాజీలేని పోరాటం చేశారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్య హద్దులు దాటి ఇబ్బంది పెట్టారు. బాధ్యతగల ప్రజాప్రతినిధిని.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టను, రాజకీయ కక్షసాధింపులకు పోను. నాయకుడు అంటే ప్రజల మనస్సుల్లో అభిమానం ఉండాలి. సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తిని నేను అని బాబు వివరించారు. విశాఖను ఆర్థిక రాజధానిగా అభివృద్ధి చేస్తున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడతామని హామీ ఇచ్చాం. ఇప్పటికే రెండు.. మూడు సమావేశాలు జరిగాయి. కేంద్రం డబ్బులు కూడా ఇచ్చింది. రెండో ఫర్నేస్‌లో ఆపరేషన్ ప్రారంభమైంది. విశాఖ రైల్వే జోన్‌కు లైన్ క్లియర్ చేశాం. రేపో.. ఎల్లుండో భూమి పూజ చేస్తాం. టెక్కలి లేదా పలాసలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తాం. మూలపేటలో 10వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉద్యోగాలు డిసెంబరు లోపు ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు చేశాం. పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. అర్హులైన అందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు ఇస్తాం' అని చంద్రబాబు వివరించారు. ఒక్క అవకాశం అంటూ వచ్చి.. జగన్ రాష్ట్రాన్ని నాశనం చేశారని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చిన దీపం వెలుగులను వైకాపా ప్రభుత్వం ఆర్పేసిందన్నారు. ఉద్దానం సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సీఎం చంద్రబాబును కోరారు. ఉత్తరాంధ్ర యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఉత్తరాంధ్రకు పరిశ్రమలు తెచ్చి వలసలు అరికడతామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ఎమ్మెల్యే అశోక్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇకపోతే పథకం శుక్రవారం ప్రారంభమైంది. దీపం 2.0లో భాగంగా ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలంలోని ఈదుపురంలో లబ్దిదారులుకు ఉచిత గ్యాస్ సిలిండర్‌ను సీఎం చంద్రబాబు స్వయంగా అందజేశారు. అనంతరం లబ్దిదారుడి వంటింట్లోకి వెళ్లి సీఎం చంద్రబాబు గ్యాస్ స్టవ్ వెలిగించి.. టీ పెట్టారు. ఆ తర్వాత ఆ టీని పౌర సరఫరాల శాఖ మంత్రి నాందెడ్ల మనోహార్, కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడుతో కలిసి సీఎం చంద్రబాబు తాగారు. మరోవైపు సీఎం చంద్రబాబు తన నివాసానికి వచ్చి స్వయంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకంలో భాగంగా సిలిండర్ అందజేయడం పట్ల లబ్దిదారుడి కుటుంబం ఆనందం వ్యక్తం చేసింది. మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లను 4 నెలలకు ఒకటి చొప్పున లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. ఇక రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఈ పథకాన్ని ప్రారంభించారు.

## దీపావళి రోజు
# వేర్వేరు చోట్ల అగ్నిప్రమాదాలు

### సకలంలో మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

**హైదరాబాద్, నవంబర్ 1 :** భాగ్యనగరంలోని మూడు చోట్ల అగ్ని ప్రమాదాలు జరగడంతో కొంత మేర ఆస్తినష్టం సంభవించింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనల ప్రదేశాలకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సికింద్రాబాద్ మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్పీ రోడ్డులోని ఓ గోదాంలో అగ్నిప్రమాదం సంభవించింది. దీపావళి పండుగ నేపథ్యంలో బాణా సంచా కాలుస్తున్న క్రమంలో నిప్పు రవ్వలు గోదాంపై పడడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. రమేష్ ఎలక్ట్రికల్స్‌కు చెందిన గోదాంపైన మంటలు రావడంతో ఒక్కసారిగా స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న అగ్ని మాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. రమేష్ ఎలక్ట్రిక్రల్స్ గోదాం పరిసర ప్రాంతాలలో నివాసాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది..అగ్ని ప్రమాదంలో గోదాంలోని ఎలక్ట్రిక్ వస్తువులు అగ్నికి ఆహుతవ్వగా కొంతమేర ఆస్తి నష్టం జరిగినట్లు హిమాయత్ నగర్ స్ట్రీట్ నెంబర్ 18లో అగ్నిప్రమాదం జరిగింది. ఓ అపార్ట్‌మెంట్‌లోని నాల్గవ అంతస్తు ప్లాట్‌లో మంటలు చెలరేగాయి. ఉదయం ప్లాట్‌లో పూజలు చేసిన ఇంటి యజమాని బయటకు వెళ్లారు. ఆ సమయంలో బాల్కనీ డోర్‌ను తెరిచి వెళ్లారు. దీంతో ఒక్కసారిగా ఇంటి నుండి మంటలు చెలరేగడంతో భయాందోళనలకు గురైన అపార్ట్‌మెంట్ వాసులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న వారు మంటలను ఆర్పి అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కొండాపూర్‌లోని ఓ డంప్ యార్డులో మంటలు చెలరేగా యి. దీంతో స్థానికులు వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సంఘటన ప్రదేశానికి చేరుకున్న సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువ చ్చారు. అయితే ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కేటీఆర్ పాదయాత్ర చేసినా ప్రజలు నమ్మరు

- సొంత కుటుంబంపైనే కేటీఆర్‌కు నమ్మకం లేదు
- మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు




**సంగారెడ్డి,నవంబర్1(ఆర్ఎన్ఎ):** కేటీఆర్‌కు కాంగ్రెస్ పది నెలల పాలనే విసుగొస్తే.. బీఆర్ఎస్ పాలనను ప్రజలు ఎలా భరించారో గుర్తు చేసుకోవాలని మెదక్ ఎంపి రఘునందన్ రావు నిలదీశారు. కేటీఆర్ మోకాళ్ల యాత్ర చేసిన ప్రజలు విశ్వసించరని విమర్శించారు. కేటీఆర్‌కు తన నాన్న, చెల్లె, బావతో పాటు ఎవరిపై నమ్మకం లేదని ఆరోపించారు. ఈ మేరకు మాజీ మంత్రి కేటీఆర్‌పై రఘునందన్ రావు సెటైర్లు గుప్పించారు. శుక్రవారం సంగారెడ్డిలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనకు రాజకీయాలు బంద్ చేయాలని ఉందని కేటీఆర్ అన్నారని.. బంద్ చేయ్ ..ఎవరు వద్దు అనలేదు కదా అని ప్రశ్నించారు. కేటీఆర్.. అమెరికా వెళ్లి బాత్ రూంలు కడుక్కోవాలని ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు గుప్పించారు. అధికారంలో ఉన్న పదేళ్లు కేటీఆర్‌కు ప్రజలను కలిసే సమయం దొరకలేదా అని ప్రశ్నించారు. 'మీ నాన్న 10 నెలలుగా ఫామ్‌హౌస్‌లో ఉన్నారు..ఏమైనా నష్టం జరిగిందా' అని నిలదీశారు. కేటీఆర్ వచ్చింది ప్రజల కోసం కాదని.. ఆయన వచ్చింది డబ్బులు, అధికారం కోసం, ఫామ్‌హౌస్ కోసమని ఎంపీ రఘునందన్ రావు విమర్శలు చేశారు. ఫామ్‌హౌస్ కేసులో పాలేవో.. నీళ్లేవో తేలాలంటే సీసీ ఫుటేజ్ బయట పెట్టాల్సిందేనని అన్నారు. తెలంగాణలో ఆడవాళ్లు తాగుతారని కోరుట్ల ఎమ్మెల్యే అంటున్నారని.. తెలంగాణలో ఎక్కడైనా ఆడవాళ్లు తాగుతారా అని నిలదీశారు. దీపావళికి బజార్లలో బాంబులు పేలాయి కానీ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పిన కుక్క తోక పటాకులు కూడా పేలలేదని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

## ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహం ధ్వంసం
### ముంబై వాసి సల్మాన్ సలీమ్ అరెస్ట్

**హైదరాబాద్, నవంబర్ 1 :** సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడిని ముంబైకి చెందిన సల్మాన్ సలీమ్ ఠాగూర్ అలియాస్ సల్మాన్ (30)గా గుర్తించారు. మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే దురుద్దేశంతో హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సదస్సుకు సల్మాన్ హాజరయ్యాడని, ఈ క్రమంలోనే ఈ దుశ్చర్యకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. ఈ సదస్సుకు 151 మంది వచ్చారని, వారికి నిర్వాహకులు హోటల్లో వసతి కల్పించారని పోలీసుల విచారణలో తేలింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల 14న తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోకి ప్రవేశించి గర్భగుడి తాళం పగులగొట్టాడు. అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. గుడిపైకి చేరుకొని పైన ఉన్న విగ్రహాన్ని పగులగొట్టడానికి యత్నించాడు. స్థానికుడు ఒకరు గమనించి ఆగంతకుడిని పట్టుకున్నాడు. ఈలోపు మరికొందరు స్థానికులు చేరుకొని ఆగ్రహావేశాలతో నిందితుడిపై దాడి చేశారు. స్థానిక మార్కెట్ పోలీసులకు నిందితుడిని అప్పగించారు. గాయాలపాలైన అతడిని పోలీసులు ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయించారు. ఆ తర్వాత విచారణ చేయగా అతను ముంబైకి చెందినవాడని, పేరు సల్మాన్, బీఈ (కంప్యూటర్స్) గ్రాడ్యుయేట్ అని తేలింది.

# కాంగ్రెస్ కమిషన్‌లా బిసి కమిషన్

### కమిషన్ విచారణకు హాజరైనా సమయమివ్వలేదు
### బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శలు

**కరీంనగర్, నవంబర్ 1 :** బీసీ కమిషన్ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బీసీ కమిషన్ కాంగ్రెస్ కమిషన్‌లా తయారైందని ఆరోపించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కమిషన్‌ను కోరాం. భారాస తప్ప ఇతర పార్టీల నుంచి ఎవరూ రాలేదు. కాంగ్రెస్, భాజపా నేతలు ఎందుకు రాలేదు? కొత్త కమిషన్ వేయాలని కోర్టు చెప్పిన తర్వాత అభిప్రాయ సేకరణ ఎందుకని కౌశిక్‌రెడ్డి ప్రశ్నించారు.స్థానిక సంస్థల రిజర్వేషన్లపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం శుక్రవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన బహిరంగ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిషన్ మీద ఉన్న గౌరవంతో ఇక్కడికి వస్తే మాట్లాడేందుకు సమయం కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నుంచి ఒక్కరు కూడా కమిషన్ ముందుకు రాలేదని, కమిషన్ మీద కాంగ్రెస్‌కు నమ్మకం లేదు కాబట్టే ఎవరు రాలేదని ఎద్దేవా చేశారు. డెడికేటెడ్ కమిషన్‌తోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా ప్రభుత్వం నడుచుకోవాల్నారు. కాగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాజకీయ పార్టీలు, బీసీ సంఘాల ప్రతినిధులు ప్రజలు అభిప్రాయాలు చెప్పేందుకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ విచారణ కొనసాగనున్నది. వచ్చే నెల 13 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బీసీ కమిషన్ బహిరంగ విచారణ చేపట్టనున్నది.కాంగ్రెస్



నుంచి ఒక్కరు కూడా కరీంనగర్‌లో బీసీ కమిషన్ బహిరంగ విచారణకు రాలేదని భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి విమర్శించారు. బహిరంగ విచారణలో ఆయనతో పాటు భారాస నేతలు నిరసన తెలిపారు. కమిషన్ మీద కాంగ్రెస్ నేతలకు నమ్మకం లేనందునే ఎవరూ రాలేదన్నారు. 'బీసీ కమిషన్‌కు విలువ లేదని హైకోర్టు చెప్పింది. దాని మీద ఉన్న గౌరవంతో ఇక్కడికి వచ్చాం. కానీ మాకు మాట్లాడటానికి సమయం కూడా ఇవ్వలేదన్నారు.

# ప్రతిష్టాత్మకంగా మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు!

ఈ నెలలోనే పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. అలాగే యూపి, పంజాబ్, వయనాడ్‌లలో ఉప ఎన్నికలు కూడా ఉన్నాయి. ఓ రకంగ చెప్పాలంటే హర్యానా, కాశ్మీర్ ఎన్నికల తరవాత జరుగుతున్న ఈ ఎన్నికలు మోడీకి, రాహుల్‌కు పరీక్ష లాంటివి. అలాగే మహారాష్ట్రలో కూడా ఎన్నికలు బిజెపి కూటమికి సవాల్‌గానే చూడాలి. కాంగ్రెస్ కూటమి అక్కడ బలంగానే ఉంది. ఇకపోతే జార్ఖండ్‌లో కూడా బిజెపి ఎత్తులు వేసి హేమంత్ సోరెన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. కేసుల్లో జైలుకు తోసింది. తిరిగి బయటకు వచ్చాక కూడా స్థిరంగా పాలన చేసుకునే పరిస్థితి లేదు. ఈ నెల 20న మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగ నున్నాయి. ఆ రాష్ట్ర ప్రజలే కాదు, యావద్దేశ జనులూ ఈఎన్నికల ఫలితాలు ఎలా ఉండనున్నాయనే ఉత్కంఠతతో ఉన్నారు. మహారాష్ట్రలోను, విశాల భాతదేశంలోను ప్రజలంతా ఇక్కడి ఎన్నికలపై ఆసక్తిగా చూస్తున్నారు. 'లడ్కీ బహిన్' పేరుతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం సరికొత్తగా అమలు పరుస్తున్న 'సంక్షేమ' పథకం గట్టెక్కిస్తుందని నమ్మకంగా ఉన్నారు. సంవత్సరాదాయం రూ. రెండున్నర లక్షల కంటే తక్కువగా ఉన్న ప్రతి కుటుంబానికి నెలా నెలా ఆ కుటుంబ గృహిణికి రూ.1500 బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు ఈ ఉదార ఆర్థిక హాయమే చర్చనీయాంశంగా ఉన్నది. అయితే అది ఒక నిర్ణాయకమైన రాజకీయ ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నది. తెలంగాణలో కూడా ఎన్నికల ముందు రెండున్నర వేలు ఆడిబడ్డ ఖాతాలో వేస్తామని ఇలాంటి హామీనే ఇచ్చారు. రాష్ట్రాల్లో లేదా కేంద్రం లో మరోమారు అధికారం కోసం ఎన్నికల ముందు ఇలాంటి హామీలు ఇవ్వడం అన్నది సర్వసాధారణంగా మారింది. ఓ రకంగా చెప్పాలంటే క్విడ్‌ప్రోకో లాంటిదే. తాయిలాలు




ప్రకటించడం...ఎన్నికల్లో గెలవడం అన్నది కొత్త పరిభాషగా మారింది. బిజెపి కూడా ఇదే కోవలో ప్రయాణం చేస్తోంది. పేదలకు లేదా మహిళలు, లేదా బడుగు బలహీన వర్గాల ఓట్లను గంపగుత్తగా దక్కించుకునేందుకు ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారు. నగదు సహాయం పేరిట లంచాలు ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. ఓటర్లకు ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయడం అన్నది ఎన్నికల్లో జరుగుతూనే ఉంది. ఈ క్రమంలోనే మహారాష్ట్ర ఎన్నికల్లో ఏక్‌నాథ్ షిండే తన అధికారం నిలుపుకునేందుకు లడ్కీ బహిన్ పథకం తీసుకుని వచ్చారు. ఇలా ఆర్థిక సహాయం అందించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం నెలకు ఇంచుమించు రూ.3700 కోట్లు వెచ్చించనున్నది. వార్షికంగా రూ.46 వేల కోట్ల భారం ఆ రాష్ట్ర ప్రభుత్వంపై పడనున్నది. మహారాష్ట్ర ప్రభుత్వ రుణభారం ఇప్పటికే రూ.7.8 లక్షల కోట్లుగా ఉన్నదని అంచనా. ప్రతిపక్ష కూటమి మహా వికాస్ అగాఢీని చిత్తుచేసేందుకు ఉద్దేశించిన తెలివైన రాజకీయంగా దీనిని చెప్పుకోవాలి. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో పాలక మహాయుతి కూటమి రాష్ట్రంలోని 48 ఎంపి సీట్లలో కేవలం 17ను మాత్రమే గెలుచుకోగలిగింది. ఈ కారణంగా ఓటర్ల బృందాలను ఆకట్టుకునే క్రమంలో లడ్కీ బహిన్ పథకాన్ని ఏక్‌నాథ్ షిండే ప్రకటించారు. మహిళలు, యువత లక్ష్యంగా లడ్కీ బహిన్, నిరుద్యోగ యువతకు 'లడ్కా భావు' పేరిట నగదు సహాయం చేసేందుకు షిండే సర్కార్ నిర్ణయించింది. లోక్‌సభ ఎన్నికలలో ప్రతిపక్ష ఇండియా కూటమి రాజ్యాంగం ప్రమాదంలో పడిందన్న నినాదంతో బిజెపిని ముచ్చెమటలు పోయించింది. ఈ ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో ఇప్పుడు షిండే ప్రభుత్వం నగదు ఆధారిత పథకాలను శాసనసభ ఎన్నికల ప్రధాన ప్రచారాంశంగా చేయడం గమనార్హం. ఇక జార్ఖండ్‌లోనూ ఇండియా కూటమి బాగానే పనిచేస్తోంది. ఇక్కడ సంక్షేమ పథకాల వైపు మొగ్గుతారా? సానుభూతి అంశాలకు పీటవేస్తారా? అన్నది జార్ఖండ్ ఓటర్ల మనోభావాల మీద గెలుపోటములు ఆధారపడ్డాయి. ఇద్దరి అమ్ముల పొదిలోనూ ఈ రెండంశాల విడివిడి అస్త్రాలున్నాయి.

18-50 ఏళ్ల మధ్య వయస్కులైన ప్రతి మహిళకు నెలనెలా వెయ్యి రూపాయలిచ్చే 'మయ్యా సమ్మాన్ యోజన' తో 53 లక్షల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారు. దీంతోపాటు 200 యూనిట్లలోపు విద్యుత్ బిల్లుల మాఫీ వల్ల 40 లక్షల కుటంబాలు, వ్యవసాయ రుణాల మాఫీ వల్ల 1.7 లక్షల కుటుంబాలు తమకు సానుకూలంగా ఉన్నారని, వారే ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకుంటారని జెఎంఎం, 'ఇండియా' నమ్మకంతో ఉంది. దీనికి ధీటుగా బిజెపి కూడా తాయిలాలను ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు కనీస నెలసరి ఆదాయం అందించడం, ఉచిత వంటగ్యాస్, ఉద్యోగ కల్పన, నిరుద్యోగ భృతి, గృహ సదు-పాయం.. 'పాంచ్ ప్రాణ్' అమల్లోకి తెస్తామని బిజెపి ప్రచారం చేస్తోంది. ఇవికాకుండా.. బిజెపి ఆదివాసీ వ్యతిరేక పార్టీ అని, అందుకే ఎస్‌టిలకు ప్రాధాన్యత ఇవ్వకపోగా సిఎం హేమంత్ సోరెన్‌ను అక్రమంగా జైలుపాలు చేసిందని జెఎంఎం ప్రచారం ఉధృతం చేస్తోంది. సరిహద్దుల నుంచి వచ్చే బంగ్లాదేశ్ చొరబాటుదారుల వల్ల స్థానిక ఆదివాసీల ప్రయోజనాలకు తీవ్రభంగం వాటిల్లుతోందని, తాము అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని ఎన్ఆర్‌సి అమలుతో కట్టడిచేస్తామని బిజెపి చెబుతోంది. ఈ రెండు రాష్ట్రాల్లోనూ 'ఇండియా' ఎన్‌డిఎ కూటములుగా ముఖాముఖి తలపడుతున్నాయి. తెలంగాణ లాగానే జార్ఖండ్ కూడా పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంది. 2000లో బీహార్ రాష్ట్ర విభజన జరిగి, జార్ఖండ్ ఏర్పడింది. 24 ఏళ్లలో ఇది అయిదో ఎన్నిక. నవంబరు 13, 20 తేదీల్లో రెండు విడతలుగా రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్నాయి. నవంబరు 23న ఓట్ల లెక్కింపు. ప్రతి రాష్ట్ర ఎన్నిక లాగానే, జార్ఖండ్ ఎన్నికల్ని కూడా బిజెపి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. మాజీ ముఖ్యమంత్రి చాంపయ్ సోరన్ తో పాటు పలువురు పేరున్న నాయకుల్ని పార్టీలోకి తిరిగి తెచ్చుకుంది. మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న అర్జున్ ముండే ముఖ్యమంత్రి అభ్యర్థి అయ్యే అవకాశాలున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. సోరెన్ లాగే, సంతాలీ అయిన మాజీ ముఖ్యమంత్రి బాబూలాల్ మరాండిని ఏడాది కిందటే పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని చేసింది. ఈ ముగ్గురే కాకుండా మరో మాజీ ముఖ్యమంత్రి మధు కోడా సేవల్ని కూడా ఉపయోగించు కుంటోంది. రెండు నెలల వ్యవధిలో రెండు మార్లు రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోడీ, ఎన్నికల పక్రియ ముగిసే లోపు మరో ఆరేడు సార్లు పర్యటించేలా ప్రచార ప్రణాళిక రచిస్తున్నారు. దానికి తోడు కేంద్ర ఇతర మంత్రులు, పలువురిని ప్రచారంలో మోహరిస్తున్నారు. మొత్తంగా మహారాష్ట్రలో అధికారం నిలబెట్టుకోవడం, జార్ఖండ్‌లో అధికారం దక్కించుకోవడం లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది. అయితే ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు బిజెపిని వెన్నాడుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ప్రజలు ఎవరిని ఆదరిస్తారన్నది చూడాలి.

# జార్ఖండ్‌లో పొత్తులే కీలకం

- గిరిజన రాష్ట్రంలో పట్టు కోసం పోరాటం
- కాంగ్రెస్ కూటమితో పటిష్టంగా జెఎంఎం
- మరోమారు అధికారం కోసం బిజెపి యత్నం



**రాంచీ, నవంబర్ 1 :** ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న జార్ఖండ్‌లో ఇప్పుడు పాలక జెఎంఎం సహకారం లేకుండా ఏమీ చేయలేని స్థితిలోకి కాంగ్రెస్ పార్టీ వెళ్లిపోయింది. సర్ఫరాజ్ అహ్మద్, సుబోధ్ కాంత్ సహాయ్, ఫుర్కాన్ అన్సారీ, రాజేందర్ సింగ్, చంద్రశేఖర్ దూబే వంటి నాయకులతో కలకలలాడిన కాంగ్రెస్ ఇప్పుడు బలం తగ్గిఉంది. పొత్తులు ఫలించడం, సంక్షేమ పథకాలు సానుకూలించడంతోపాటు సోరెన్ అరెస్టుతో రాష్ట్రంలో వ్యక్తమైన సానుభూతి పాలక 'జెఎంఎం', 'ఇండియా' కూటమికి కలిసి వస్తోందని భావిస్తున్నారు. బిజెపికి బయపడి, పార్టీ మార్పిళ్ల నుంచి కాపాడుకోవడానికి సిఎం తమ ఎంఎల్ఎలను రెండు మార్లు ఛత్తీస్‌గఢ్‌లో క్యాంపుల్లో పెట్టాల్సి వచ్చింది. ఇకపోతే 2019లో చేజారిన జార్ఖండ్‌ను తిరిగి పొందడానికి బిజెపి ఆదివాసీల మనసు గెలిచే సకల యత్నాలూ చేస్తోంది. జెఎంఎం బలంపై గట్టిగా దెబ్బకొట్టాలనే పట్టుదలతో పని చేస్తోంది. చేసిన తప్పును సరిదిద్దుకుంటున్న భావన జార్ఖండ్ ప్రజల్లోకి వెళ్లేలా, బిజెపి గెలిస్తేఉ డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి సాగుతుందని ప్రచారంలో చెబుతున్నారు. ఆదివాసీయేతర నాయకుడు రఘుబర్దాస్‌ని ముఖ్యమంత్రి చేసి ఆదివాసీల కోపానికి కారణమైనట్టు పార్టీ నాయకత్వం గ్రహించింది. అలాగే హేమంత్ సోరెన్ పై కేంద్ర దర్యాప్తు సంస్థల కేసు, అరెస్టుతో అది మరింతగా బలపడి, బిజెపి ఆదివాసీలకు వ్యతిరేకం అన్న భావన కలిగింది. అయితే ముర్మను రాష్ట్రపతిని చేయడం కొంత కలసి వస్తోంది. జార్ఖండ్‌లో ఏ కూటమినైనా.. అంతిమంగా పొత్తులే గట్టెక్కించాలి. ఏ ఒక్కరూ సొంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయగల ప్రజామద్దతు కూడగట్టే స్థితిలో లేరు. పొత్తుల్లో గెలిచి ప్రభుత్వాలు ఏర్పరచడం, విడిగా పోటీ చేసినపుడు ఓడి విపక్షంలో కూర్చోవడం.. ఈ అనుభవం ఇటు బిజెపి, అటు జెఎంఎం ఇద్దరికీ ఉంది. అందుకే పొత్తుల్ని ఖరారు చేసుకొని కూటమిగానే బరిలో దిగుతున్నారు. 81 స్థానాలున్న రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మ్యాజిక్ నంబర్ 41. పార్టీల మధ్య పొత్తుతో పాటు సామాజిక సమీకరణాలపైన దృష్టిపెట్టి, గెలుపే లక్ష్యం చేసుకుంటున్నారు. 2014లో విడిగా పోటీచేసి 25స్థానాలు గెలిచిన జెఎంఎం, కాంగ్రెస్‌లు 2019 ఎన్నికల్లో కలిసి పోటీచేసి 47 స్థానాలు గెలిచి, ప్రభుత్వం ఏర్పరిచారు. 2014లో ఆల్ జార్ఖండ్ స్టూడెంట్స్ యూనియన్ (ఎజెఎస్‌యు) తో పొత్తు పెట్టుకొని 42 సీట్లు నెగ్గిన బిజెపి, 2019లో పొత్తులు బెడిసి 25 సీట్లకు పరిమితమైంది. ప్రభుత్వం పోయింది. 16శాతం జనాభాగా ఉన్న కుర్మీ మహతోల్లో పట్టున్న ఎజెఎస్‌యు కనీసం 14 అసెంబ్లీ సీట్లలో ప్రభావం చూపుతుంది. రాష్ట్రంలోని 7 జిల్లాలు, 20 సీట్లలో ప్రభావం గల ముస్లింలు సుమారు 15 శాతంగా ఉన్నారు. ఒబిసి జనాభా 46శాతం ఉంది. అందుకే, బిజెపి(68), ఎజెఎస్‌యు (10), జెడి(యు)(2), ఎల్‌జెపి(1) కలిసి పోటీ చేయాలని సయోధ్యతో ఉన్నాయి. 'ఇండియా' కూటమిలోనూ సీట్ల పంపకాలు జరిగినా.. మూడు స్థానాల్లో మిత్రపక్షాల అభ్యర్థులే పరస్పరం పోటీలో ఉండే పరిస్థితి తలెత్తింది. జెఎంఎం (43), కాంగ్రెస్ (30), రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి)(5), సిపిఐ-ఎంఎల్ (3) పార్టీలు కలిసి మొత్తం 81 స్థానాల్లో పోటీ చేయాలనుకున్నారు. కానీ, కాంగ్రెస్‌కు కేటాయించిన రెండు సీట్లలో ఆర్‌జెడి, సిపిఐ-ఎంఎల్‌కు కేటాయించిన ఒక చోట కాంగ్రెస్.. పొత్తులకు విరుద్ధంగా పోటీలో దిగుతున్నాయి. ఇన్ని సంక్లిష్టతల మధ్య జార్ఖండ్ గెలుపు ఎవరిని వరించనున్నదో నవంబరు 23 న తేలనుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో 14లో 9 సీట్లు ఎన్‌డియే కూటమి గెలిచినప్పటికీ, 5 ఎస్‌టి రిజర్వుడు సీట్లలోనూ ఓడిపోయి ంది. అందుకే, ఈసారి గెలిస్తే ఆదివాసీయే ముఖ్యమంత్రి అనే సంకేతాలు ఇవ్వడానికి బిజెపి నాయకత్వం యత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఓడిపోయినా.. కొందరు ఆదివాసీ ముఖ్యనేతలను అసెంబ్లీ బరిలోకి దింపుతోంది. గీతాకోడ , సీతాసోరెన్ , అర్జున్ ముండా, చాంపయ్ సోరెన్ , జెఎంఎం మాజీ ఎంఎల్ఏ లోబిన్ ఎంబ్రామ్ వంటి వారు రంగంలో ఉన్నారు. ఆదివాసీ ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో 10, 12 అసెంబ్లీ సీట్లయినా గెలవాలనేది బిజెపి పట్టుదలగా కనిపిస్తోంది. పార్టీలోకి సరయురాయ్ తిరిగి రావడం కలిసొచ్చే అంశమని నాయకత్వం భావిస్తోంది. ఇదే అదనుగా కాంగ్రెస్ కూడా ఎదురుదాడి ప్రచారం చేస్తోంది. బిజెపి గిరిజన, ఆదివాసీ వ్యతిరేకి అనీ ప్రచారం చేస్తోంది. సిఎం హేమంత్ సోరెన్ అరెస్టయి జైల్లో ఉన్న సమయంలో ఆయన సతీమణి కల్పనా సోరెన్ విస్తృతంగా జనంలో తిరిగి కేంద్రానికి వ్యతిరేకంగా ప్రచారం చేశారు. బొగ్గు రాయల్టీలు ఇవ్వకుండా, రాష్ట్రంపై వివక్ష చూపుతూ కేంద్రం సహకరించక పోవడమేకాక, ఆర్థికంగా జార్ఖండ్‌ను దెబ్బకొట్టే కుట్రలు చేస్తోందనీ చేసిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లింది. మయ్యా సమ్మాన్ యోజనతో పాటు రూ. 3584 కోట్ల మేర విద్యుత్ బిల్లుల మాఫీ, రూ.400 కోట్ల మేర రైతు వ్యవసాయ రుణ మాఫీ, డిసెంబర్ నుంచి స్టయిఫెండ్‌ను రూ.2500కి పెంచుతామన్న హామీతో ప్రజల్లో సానుకూలత పెరిగిందని భావిస్తున్నారు. కాంగ్రెస్, జెఎంఎం నుంచి ఎన్నికల ముందు బిజెపిలోకి వెళ్లిన పలువురు నేతలు తిరిగి రావడాన్ని ఓ సానుకూలాంశంగా 'ఇండియా' వర్గాలు భావిస్తున్నాయి.

# పేలిన ఉలిగడ్డ బాంబులు

## ఒకరి మృతి



**లక్నో, నవంబర్ 1 :** దీపావళి పండగా సందర్భంగా కొన్నికొన్నిసార్లు కొందరి కుటుంబాల్లో విషాదాలు చోటుచేసుకుంటున్నాయి. బాంబులను పేల్చే సమయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉంటే వారి కుటుంబాల్లో తీరని విషయాన్ని మిగుల్చుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలో ఓ వ్యక్తి దీపావళి పటాకులు విక్రయించడానికి 'ఉల్లిగడ్డ' బాంబులతో మోటారు సైకిల్ పై వెళుతుండగా ఒక దేవాలయం వద్ద గుంతలో పడినప్పుడు ఆ ఉల్లిగడ్డ బాంబులు పేలిపోయాయి. దీంతో ఆ వ్యక్తి మరణించగా, మరో ఐదారుగురు గాయపడ్డారు. ఈ ఉల్లిగడ్డ బాంబుల్లో ఐఈడీ వంటి పేలుడు పదార్థాలు వాడి ఉంటారని అనుమానాలు ఉన్నాయి. ఈ ఘటన గురువారం మధ్యాహ్నం 12.17 గంటలకు జరిగినట్లు సీసీటీవీ కెమెరా ఫుటేజ్ చూపుతోంది. గాయ పడిన ఆరుగురు వ్యక్తులు జిల్లా కేంద్ర దవాఖానలో చికిత్స పొందుతున్నారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాంబు పేలుళ్లతో ఆ ప్రాంతం అంతా పొగ కమ్మేసింది. పేలుడుతో పరిసర ప్రాంతాలు భయానకంగా మారాయి. స్కూటర్ మీద ఉల్లిగడ్డ బాంబులు తీసుకెళ్తున్న వ్యక్తిని సుధాకర్ అని గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# తూపాకీ తూటాలకు ఇద్దరి బలి

## ఆసుపత్రిలో మరొకరికి చికిత్స

**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** దీపావళి రోజున దేశ రాజధాని ఢిల్లీలో విషాదకర ఘటన చోటు చేసుకున్నది. షహదారా ప్రాంతంలో తుపాకీ తూటాలకు ఇద్దరు బలయ్యారు. మరో మైనర్ గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఫార్స్ బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి ఈ కాల్పుల ఘటన చోటు చేసుకున్నది. మృతులు ఆకాశ్ (40), రిషబ్ (16) మృతి చెందగా.. క్రిష్ శర్మ (10) గాయపడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. షహదారా ప్రశాంత్ గౌతమ్ మాట్లాడుతూ.. రాత్రి సమయంలో బిహారీ కాలనీలో కాల్పులు జరిగినట్లు పీసీఆర్ కాల్ వచ్చిందన్నారు. సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా.. ఆకాశ్, అతడి మేనల్లుడు రిషబ్, కొడుకు కుమారుడు క్రిష్‌కు గాయాలయ్యా యన్నారు. తీవ్ర గాయాలతో ఆకాశ్, రిషబ్ చనిపోయారని చెప్పారు. ప్రాథమిక విచార ణలో ఐదురౌండ్లు క్వాలు జరిగినట్లుగా తేలింది. గుర్తు తెలియని వ్యక్తి తుపాకీ కాల్పులు జరిపే ముందు పాదాలను తాకా డు. ఆ తర్వాత కాల్పులకు పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఆకాశ్ శర్మ పక్కనే ఉన్న రిషబ్, క్రిష్‌కు సైతం తూట గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించగా.. ఆకాశ్ శర్మ, రిషబ్ చనిపోయినట్లుగా వైద్యులు ప్రకటించారు. క్రిష్‌శర్మ చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, కాల్పులకు కారణాలు తెలియరాలేదు.

# ప్రధాన మంత్రి ఆర్థిక మండలి చైర్మన్ బిబేక్ దెబ్రాయ్ మృతి

## ఆర్థిక విధానాల రూపకల్పనలో కీలకపాత్ర
## సంతాపం తెలిపిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** ప్రముఖ ఆర్థికవేత్త, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆర్థిక సలహా మండలి చైర్మన్ బిబేక్ దెబ్రాయ్ కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 69. అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం 7 గంటలకు ఆయన మరణించినట్లు ఢిల్లీ ఎయిమ్స్ తెలిపింది. దెబ్రాయ్ మరణం పట్ల ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. దెబ్రాయ్.. ఆర్థిక, చరిత్ర, సంస్కృతి, రాజీకాయలు, ఆధ్యాత్మికత వంటి విభిన్న రంగాల్లో ప్రావీణ్యం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. భారత ఆర్థిక విధానాల రూపకల్పనలో ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. అంతేకాకుండా ప్రజా విధానానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. పద్మశ్రీ గ్రహీత అయిన దెబ్రాయ్.. భారత ఆర్థిక విధానాలను రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించారు. దెబ్రాయ్ అనేక పుస్తకాలు, పత్రాలు, ప్రముఖ కథనాలను రచించారు. పలు వార్తాపత్రికల్లో బహుళ సంపాదకులుగానూ పనిచేశారు. మహాభారతం, భగవద్గీత, హరివంశం, వేదాలు, వాల్మీకి రామాయణం సహా శాస్త్రీయ సంస్కృతి గ్రంథాలను సంక్షిప్త రూపంలో ఆంగ్లంలోకి అనువదించారు. ఆయన కలకత్తాలోని ప్రెసిడెన్సీ కాలేజీ, పూణెలోని గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాలిటిక్స్ అండ్ ఎకనామిక్స్‌కి ఛాన్సలర్‌గా పని చేశారు. నవంబర్ 2004 నుంచి డిసెంబర్ 2009 వరకు నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ కాంపిటీటివ్ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికను సిఫార్సు చేసేందుకు జారండ్ ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన కమిటీకి ఆయన చైర్మన్‌గానూ వ్యవహరించారు. అతను రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యుడు కూడా. 2014 నుంచి 2015 వరకూ భారతీయ రైల్వేలను పునర్నిర్మించడానికి రైల్వే మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన హైపవర్డ్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారు. 5 జనవరి 2015న ఆయన నీతీ ఆయోగ్‌లో శాశ్వత సభ్యునిగా నియమితుడయ్యారు. సెప్టెంబర్ 2017లో దెబ్రాయ్.. ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి చైర్మన్‌గా నియమితులయ్యారు.



# నేడు గోవర్ధన పూజ

## భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణుడికి అన్నప్రసాదాల నైవేద్యం

**తిరుమల, నవంబర్ 1 :** ఐదు రోజుల దీపావళి పండుగలో భాగంగా చివరి రోజున గోవర్ధన్ పూజ నిర్వహిస్తారు. ఉత్తరాదిలో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన కన్నయ్యను పూజించే సంప్రదాయం ఉంది. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోని శుక్ల పక్షం ప్రతిపాద తేదీ రోజున గోవర్ధన పూజ పండుగను జరుపు కుంటారు. గోవర్ధన పూజను అన్నకూట్ అని అంటే 'ఆహార పర్వతం పిలుస్తారు. ఈ రోజున హిందువులు తమ ఇళ్లలో దేవుడికి కృతజ్ఞతను తెలియజేయడానికి అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసి సమర్పిస్తారు. గోవర్ధన పూజ రోజున ఆవు పేడతో గోవర్ధన మహారాజ్ విగ్రహాన్ని ఇంట్లో తయారు చేసి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తారు. ఈసారి దీపావళి రెండు రోజులు రావడంతో గోవర్ధన్ పూజ తేదీ విషయంలో గందరగోళం నెలకొంది. గోవర్ధన్ పూజను నవంబర్ 1వ తేదీన అని కొందరు నవంబర్ 2వ తేదీన అని మరి కొందరు వాదించడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. కార్తీక ప్రతిపద తిథి శుక్రవారం సాయంత్రం 6.16 గంటలకు ప్రారంభమవుతుంది. కార్తీక ప్రతిపాద తిథి నవంబర్ 2, రాత్రి 8:21 గంటలకు తేదీ ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో ఉదయ తిథి ప్రకారం గోవర్ధన పూజ 2 నవంబర్ శనివారం జరుపుకోవాలని కొందరు అంటున్నారు. గోవర్ధన పూజ రోజున వివిధ రకాల ఆహారాన్ని తయారు చేసి సమర్పించే సంప్రదాయం ఉంది. శ్రీకృష్ణుడికి అన్నకూట్‌తో పాటు 56 రకాల ఆహార పదార్థాలను కూడా నైవేద్యంగా సమర్పిస్తారు. గోవర్ధన పూజ రోజున బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి స్నానం చేసి శ్రీకృష్ణుడిని పూజిస్తారు. కన్నయ్య సహా అన్ని విగ్రహాలను పువ్వులు, పసుపు కుంకుమ చందనంతో అలం కరించి పూలజు చేస్తారు. కుటుంబ సమేతంగా కృష్ణుడిని స్తుతిస్తూ భజనలు చేస్తారు. దీని తర్వాత పాలు, తాంబూలం, పాల పదార్థాలు, అన్నకూట్ మొదలైన వాటిని నైవేద్యంగా పెట్టడం ఆనవాయితీ. తర్వాత కుటుంబ సభ్యులందరితో కలిసి నీళ్లలో పాలు కలిపి ఏడుసార్లు కన్నయ్యకు ప్రదక్షి ణలు చేస్తారు. ఇలా ఏడుసార్లు ప్రదక్షిణాలు చేసిన తరువాత, నెయ్యి దీపం వెలిగించి హారతి ఇస్తారు. ఇలా చేసిన తరవాత పెద్దల ఆశీర్వాదం తీసుకుంటారు. ఓ రకంగా దీపవాళి మరుసటి రోజు శ్రీకృష్ణుడిని కొలవడమే ఈ పండగ పరమార్థంగా చెప్పుకోవాలి.



## ప్రభుత్వ పరంగా చేయుతనందించిన నల్గొండ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

● ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి సహకారంతో బాధితుడికి న్యాయం

వారధి న్యూస్, షాద్ నగర్: కొందుర్గ మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బుయ్యని పద్మ అనారోగ్యంతో కొంతకాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ సహాయం కోరుతూ ఎన్ పి ఆర్ డి రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ అలుగు బేల్లి నర్సిరెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 16,500 చెక్కును అందజేశారు. ఈ చెక్కును వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి శుక్రవారం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన పద్మమ్మ కు చెక్కును అందించారు. ప్రభుత్వ సహాయం అందించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లాలో నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమలు

● జిల్లా ఎస్పీ జానకి వెల్లడి



వారధి న్యూస్ మహబూబ్ నగర్ ట మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 02 నవంబర్ 2024 నుండి 01 డిసెంబర్ 2024 వరకు, జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్., శుక్రవారం నాడు ఒక ప్రకటన చేశారు. ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పి ప్రకటనలో పేర్కొన్నారు.




## రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఏర్పాట్లను పరిశీలించిన మండల అధికారులు

వారధి న్యూస్ మహబూబ్ నగర్ : అడ్డాకుల మండలంలో 68వ రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలు జరగనున్నాయి. ఇందులో టోర్నమెంట్ కం సెలక్షన్స్ అండర్ 17 బాలికలు అండ్ 19 బాలురు మరియు మూడు నుండి నాలుగు ఐదు నవంబర్ 2004జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచాల లో జరుగుతున్నటువంటి రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ సంబంధించిన ఏర్పాట్లను ఎంపీడీవో శ్రీనివాస్. ఎంఈఓ కురుమూర్తి, రాచాల ప్రధానోపాధ్యాయులు ఫయాజుద్దీన్, ప్రసన్నకుమార్ పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచాలలో జరుగుతున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సంబంధించిన ఏర్పాట్లను మండల అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఇతర జిల్లాల నుండి వచ్చే క్రీడాకారులకు ఉండడానికి వసతులు కబడ్డీ వాడే గ్రౌండ్స్ ను గ్రామంలో జరుగుతున్న కబడ్డీ పోటీలను పరిశీలించారు. గ్రామ, మండల ప్రజలు అందరూ సహకరించి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఆర్గనైజింగ్ కమిటీల సమావేశం రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీలు శనివారం రాచాలలో ఉదయం 10:00 గంటలకు సమావేశం ఏర్పాటు చేయనైనది కావున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయగలరు అని మండల విద్యాశాఖ అధికారి వి కురుమూర్తి తెలియజేశారు.

## నేడు అచ్చంపేట పాల శీతలీకరణ కేంద్రం అధ్యక్షులు ప్రమాణ స్వీకారం



వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో : తెలంగాణ స్టేట్ డెయిరీ డెవలప్‌మెంట్ కో- ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్(విజయ డెయిరీ) అచ్చంపేట పాల శీతలీకరణ కేంద్రం అధ్యక్షులు నర్సయ్య యాదవ్ ప్రమాణ స్వీకరణ కార్యక్రమం శనివారం ఉదయం 11:00లకు అచ్చంపేట పట్టణలో పటేల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చిక్కుడు వంశీ కృష్ణ విజయ డైరీ అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు అందరు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలని కోరారు.



## రాష్ట్ర జనాభాలో బిసిల జనాభా లెక్క తేల్చేందుకే సర్వే

● బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్

వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి : రాష్ట్ర జనాభాలో బిసి ల జనాభా లెక్క తేల్చేందుకే సర్వే అని,రాష్ట్ర ప్రభుత్వం సామాజిక,ఆర్థిక,రాజకీయ, ఉపాధి,సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తుందని బి.సి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేసే విషయమై వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కరీంనగర్ లోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి జిల్లా స్థాయిలో బహిరంగ విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా బిసి కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్,తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మితో కలిసి నాలుగు జిల్లాల నుంచి తరలివచ్చిన బీసీ సంఘాల నాయకులు, కులస్తుల అభిప్రాయాలు తెలుసుకొని విజ్ఞప్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడారు.తమకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు.రాజకీయంగా వెనుకబడి ఉన్నామని మా పిల్లలకు ఉన్నత చదువులు చెప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తాము వెనుకబడ్డామని వేరే కులంలో చేర్చాలని విన్నవించారు. బీసీ మహిళా రిజర్వేషన్లు కూడా కల్పించాలని కోరారు.

**విజ్ఞప్తులు స్వీకరణ..**

ఈ సందర్భంగా నాలుగు జిల్లాల వారీగా వచ్చిన అర్జీలను స్వీకరించారు.తమకు వచ్చిన అర్జీలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని సభ్యులు పేర్కొన్నారు. అర్జీలు అందించేందుకు వచ్చిన కుల సంఘాల నాయకులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా హెల్ప్ డెస్క్,రిజిస్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, పెద్దపల్లి కలెక్టర్ కోయ హర్ష, జగిత్యాల,సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తప్పిదాలకు తావులేకుండా పక్కాగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

● ఇళ్ల జాబితా రూపకల్పన ప్రక్రియ పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్



వారధి న్యూస్ మహబూబ్ నగర్ : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6 వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి ఆయా నివాస ప్రాంతాలలో ఇళ్ల జాబితాల రూపకల్పన ప్రక్రియ శుక్రవారం ప్రారంభమవగా, జిల్లా కలెక్టర్ భూత్పూర్ మున్సిపాలిటీ 9 వ వార్డ్ లో,భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామంలో, మూసాపేట మండలం పొల్కపల్లి గ్రామంలో క్షేత్రస్థాయి సందర్శన జరిపి ఈ ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును వ రి శీ లిం చా రు. భూ త్పూ ర్ మున్సిపాలిటీ 9 వ వార్డ్ లో, భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామంలో, మూసాపేట మండలం పొల్క%శీ% పల్లి గ్రామం లోఅధికారులు ,సిబ్బంది ఇళ్ల జాబితా రూపకల్పన కోసం చేపడుతున్న చర్యలు, పాటిస్తున్న పద్ధతులను కలెక్టర్ పరిశీలన జరిపారు. ఇళ్లకు సర్వేకు సంబంధించిన స్టిక్కర్లను అతికిస్తూ, వాటిపై నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని, ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు. నిర్దేశిత సర్వే ప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ నెల 06 వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటింటి సమగ్ర సర్వే ప్రక్రియపై ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట భూత్పూర్ మండల ప్రత్యేక అధికారి,ఉద్యాన శాఖ డి.డి. వేణు గోపాల్,ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ శంకర్,మండల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



వారధి న్యూస్ , కొల్లాపూర్ : భారత దేశ మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ 40వ వర్ధంతి వేడుకలను గురువారం కొల్లాపూర్ పట్టణం లోని శ్రీవాణి విద్యానికేతన్ లో ఇందిరా గాంధీ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు పిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి రంగి నేని జగదీశ్వరుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరా గాంధీ దేశానికి చేసినసేవ అమూల్యమైనదని ముఖ్యంగా చారిత్రాత్మక విజయం బ్యాంకుల జాతీయం చేయడం, రాజాభరణాలు రద్దు చేయడం, భూసంస్కరణలు, 20 సూత్రాల పథకాలతో పాటు గరీబీ హటావో అనే విప్లవాత్మక ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలను చేపట్టి వాటితో హరిజన గిరిజన మైనారిటీలతో పాటు బలహీన వర్గాలకు మేలు చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల చేత అమ్మ అని అనిపించుకున్న మహా గొప్ప నాయకురాలు ఇందిరాగాంధీ ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వృద్ధులకు పండ్లు దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మధుసూదన్ రావు , వెంకటస్వామి, జుబేర్ , చంద్రశేఖర్, మధు, మెహదీ నవాజ్ పాల్గొన్నారు.

## నేడు కులగణనపై సమావేశం

● ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ



వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర సామాజిక ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులాల సర్వేపై చర్చించేందుకు శనివారంమధ్యాహ్నం1:00లకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంబెడ్కర్ ప్రజా భవన్ లో నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గం పరిధిలో ప్రజా ప్రతినిధులు, చైర్మన్ లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ లు ,మాజీ జడ్పీటీసీ లు,మాజీ ఎంపీపీ లు , సింగిల్ విండో అధ్యక్షులు , డైరెక్టర్ లు , మాజీ సర్పంచ్ లు ,మాజీ ఎంపీటీసీ లు ,వివిధ పాలక మండళ్ల డైరెక్టర్లు, పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు పాల్గొనాలని కోరారు.



## నవంబర్ 6 నుంచి ఇంటింటి కుటుంబ సర్వే

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వారధి న్యూస్, వనపర్తి : జిల్లాలో నవంబర్ 6 నుంచి చేపట్టబోయే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఎన్యుమరేషన్ బ్లాక్‌ల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కొత్తకోట మండల పరిధిలోని వడ్డేవాట గ్రామం, కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో పర్యటించిన కలెక్టర్, ఎన్యుమరేషన్ బ్లాక్‌ల గుర్తింపు విధానాన్ని పరిశీలించారు. వడ్డేవాట గ్రామంలో ఎన్యుమరేషన్ బ్లాక్స్ గుర్తించిన విధానాన్ని గ్రామ కార్యదర్శిని అడిగి తెలుసుకుని, హౌస్ లిస్టింగ్ ఫారమ్ ఎలా నింపుతున్నారనే వివరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, ఇందుకోసం ఎన్యుమరేటర్లు మరియు క్షేత్ర స్థాయి సిబ్బంది పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు. సర్వే కోసం ఎయుమరేషన్ బ్లాక్‌ల గుర్తింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు.

**అచల గురు ఆశ్రమంలో కామన్ హాల్ పరిశీలన**

కొత్తకోట శివారులోని అచల గురు యోగ ఆశ్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన కామన్ హాల్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ పర్యటనలో జడ్పీ డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, కొత్తకోట ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపిడివో చెన్నమ్మ, మునిసిపల్ కమిషనర్, ఇతర క్షేత్ర స్థాయి సిబ్బంది కలెక్టర్‌తో పాటు ఉన్నారు.

## కళా ఉత్సవ్ - 2024 న్యాయనిర్ణేతగా పాలమూరు యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్ పడకంటి మహేష్ నియామకం



వారధి న్యూస్, కొల్లాపూర్ : తెలంగాణ ప్రభుత్వం విద్యా శాఖ ఆధ్వర్యంలో కళా ఉత్సవ్ - 2024 హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు న్యాయనిర్ణేతగా పడకంటి మహేష్ నియమితులయ్యారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్షణ తెలంగాణ,రాబోయే రాష్ట్ర-స్థాయి కళా ఉత్సవ్ పోటీలు 2024కి న్యాయనిర్ణేతగా పడకంటి మహేష్‌ను నియమించారు. ఇతను పాలమూరు యునివర్సిటీ పి.జి సెంటర్ కొల్లాపూర్ తెలుగు డిపార్ట్మెంట్ లో డాక్టర్ మార్క్ పొలోనీయస్ పర్యవేక్షణలో పి.హెచ్.డి చేస్తున్నారు.కళలు , సౌందర్యశాస్త్రంలో విద్యాశాఖ, ఎన్‌సీఈఆర్‌టి నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి పోటీలు 2024 నవంబర్ 1వ , 2వ తేదీల్లో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి, మాదాపూర్ రోడ్‌లోని సీసీఆర్‌టి లో జరగాల్సి ఉంది. విజువల్ ఆర్ట్స్ 2డి,3డి, స్వదేశీ బొమ్మలు, ఆటల కేటగిరీలకు ప్రత్యేకంగా నవంబర్ 1వ తేదీన మహేష్ న్యాయనిర్ణేతగా వ్యవహరిస్తారు. కళా ఉత్సవ్ అనేది తెలంగాణ అంతటా విద్యార్థులలో సృజనాత్మక ప్రతిభను పెంపొందించే లక్ష్యంతో కళ మరియు సంస్కృతిని ప్రతిభింబించేలా జరుపుకునే ఒక గౌరవ ప్రదమైన వేదిక అని పీజీ సెంటర్ అధ్యాపకులు పేర్కొన్నారు.

## నాగుపామును పట్టి అడవిలో వదిలిన స్నేక్ క్యాచర్ సుమన్



వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో : అచ్చంపేట మండలం లింగోటంలో గ్రామంలో ఓ దుకాణంలోకి నాగుపాము వచ్చింది. దీంతో స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. %ఐఖీూ% రోహిత్ గోపిడి, మన్ననూరు రేంజర్ రవికుమార్ ఆధ్వర్యంలో అమ్రాబాద్ ఎంపిడిఓ ఆఫీసులో జూనియర్ అస్సిటెంట్ గా పనిచేస్తున్న స్నేక్ క్యాచర్ సుమన్ పామును పట్టుకున్నారు. అనంతరం దాన్ని అడవిలో వదిలినట్లు తెలిపారు. పాములు కనిపించినా, ఇళ్లలోకి వచ్చినా వాటిని చంపొద్దని, తమకు సమాచారం ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వారధి న్యూస్, స్టేషన్ ఘనపూర్ : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని వేలేరు మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో, ధర్మసాగర్ మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో, ధాన్య కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని అన్నారు. రైతులు పండించిన ధాన్యన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రాయించాలన్నారు. ధాన్యం ఏ గ్రేడ్ 2,320 బి గ్రేడ్ 2,300, సన్న రాకనికి అదనంగ 500 బోనస్ చెల్లిస్తామన్నారు. రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ యాదకుమార్, డిసిఓ, ఎంపిడిఓ, తహసీల్దార్, పిఏసిఎస్ డైరక్టర్లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

- ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్
- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతర ఏఐఎస్ఎఫ్ పోరాటం
- ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ వెల్లడి

వారధి న్యూస్, షాద్ నగర్: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని షాద్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆకాష్ నాయక్ స్పష్టం చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ కు విద్యార్థులు ఎదుర్కొంటున్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పలు సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. విద్యార్థుల చదువుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ రూ. 8 వేల కోట్ల పైగా ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేస్తామని చెప్పిన మాట నిలబెట్టుకోవాలని ఆయన ఎమ్మెల్యే గారిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ అధ్యక్షులు నరేష్ రాథోడ్ పాల్గొన్నారు.

## జిల్లాలోని షీటీమ్స్‌తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా

- విద్యసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో షీటీమ్స్ తో నిరంతరం నిఘా
- జిల్లా ఎస్పీ జానకి



వారధి న్యూస్ మహబూబ్ నగర్ : అక్టోబర్ నెలలో జిల్లాలో షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందినీ అక్టోబర్ నెలలో వచ్చిన పిర్యాదులు 04- కౌన్సిలింగ్:02 పెట్టి కేసెస్:0 ఎఫ్ఐఆర్:02 అవగాహన కార్యక్రమాలు:15 చేయడం జరిగిందినీ మొత్తం హాట్స్పాట్:40 విజిట్ చేయడం జరిగిందినీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో,, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై నిత్యం అవగాహన కల్పిస్తున్నారు అని అన్నారు. మహిళలు, బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళలు, బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎలాంటి వేధింపుల కైన గురయ్యే మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 లేకా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712659365 కి కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.



## సద్దల చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తాము

- మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

వారధి న్యూస్, సూర్యాపేట : రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మినీ ట్యాంక్ బండ్ ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ ను ఆయన పరిశీలించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం, సిద్దిపేట మాదిరిగా మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేసి సూర్యాపేట ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. కోటి రూపాయల వ్యయంతో ఆధునిక క్రూజ్ ఎసి బోట్ ను తీసుకుని వస్తామని అన్నారు. బర్త్ డే పార్టీలకు, కుటుంబం తో సరదాగా గడపడానికి ఎసి క్రూజ్ బోట్ అనుకూలంగా వుంటుందని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రముఖ కంపెనీల సహకారంతో అద్భుతమైన పార్క్ నిర్మాణం చేస్తామని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి కోసం పర్యాటక శాఖ నుండి 10 కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కంటైనర్ రెస్టారెంట్ లు ఏర్పాటు చేస్తామని, సూర్యాపేట ప్రజలకు పండుగలు, సెలవులలో కుటుంబం తో కలిసి సంతోషంగా గడిపే విధంగా మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద సిసిటివి కెమెరాలు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షఫివుల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, ఎడ్ల గంగాభవాని, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, బంటు చొక్కయ్య, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఫరూక్, రమేష్ నాయుడు, ధర్మా నాయక్, వల్దాస్ దేవేందర్,యాట ఉపేందర్ , పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.

## అంగడి స్థలంలో వాటర్ ట్యాంక్ కట్టడాన్ని నిలిపివేయాలి



వారధి న్యూస్, తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం సరైనటువంటి ప్లాన్ లేకుండా అంగడి స్థలంలో కట్టే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను వెంటనే నిలిపివేయాలని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు. కడెం లింగయ్య ,తిరుమలగిరి మున్సిపాలిటీ అధికారులను శుక్రవారం రోజు స్థానిక అంగడి స్థలంలో లింగయ్య పర్యటించి మాట్లాడుతూ, ప్లానింగ్ లేని మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆగమైతున్న అంగడి స్థలం అంగడి స్థలంలో ఇంతకు ముందు మిషన్ భగీరథ నీల ట్యాంకి కట్టడమే చానా బాధాకరం మళ్లీ అదే స్థలములో రెండవ నీళ్ళ ట్యాంక్ కట్టి రానున్న భవిష్యత్తులో అభివృద్ధికి ఉపయోగపడే స్థలాన్ని నీళ్ల ట్యాంకులు కట్టి ఆ స్థలాన్ని ఏమిటికి పనికిరాకుండా చేయడం కోసం అధికారులు ప్రజా ప్రతినిధులు ప్లాన్ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అంగడి స్థలము చిన్నగా ఉన్నందున మేకల సంతను ప్రస్తుతం మున్సిపల్ ఆఫీస్ నిర్మాణం జరిగే స్థలంలో గొర్రెల మేకల సంతను పెట్టడం జరిగింది. ఇంత తెలిసిన మున్సిపల్ అధికారులు మళ్లీ అదే అంగడి సంతలో రెండవ ట్యాంక్ నిర్మాణం చేయడం లో ఆంతర్యం ఏమిటి అని ప్రజలందరూ ఆందోళన చెందుతున్న సందర్భంలో ప్రజా వైద్యశాల తిరుమలగిరి నందు హరితహారం మొక్కలు నాటి కాంపౌండ్ వాల్ తిసి ప్రస్తుతం ఇప్పుడు అంతా విశాలమైన స్థలంలో వాటర్ ట్యాంక్ కట్టి ఆ స్థలాన్ని వేస్ట్ చేయడం చాలా బాధాకరమైన విషయం, అట్టి స్థలము ప్రజా వైద్యశాల భవిష్యత్తులో 50 పడకల ఆసుపత్రి చేయాలంటే ఈ స్థలాన్ని ఉపయోగించుకోవచ్చు కానీ అక్కడ ట్యాంక్ కట్టడం వల్ల భవిష్యత్తులో 50 పడకల ఆసుపత్రి కట్టడానికి స్థలం సరిపోదు. ఇదంతా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ప్రకారం అభివృద్ధి చేయడం లేదని దీనివల్ల భవిష్యత్తులో ప్రభుత్వ స్థలం దొరకక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఈ సందర్భంగా అధికారులకు గుర్తు చేశారు. తిరుమలగిరి వ్యాపార కేంద్రంగా దిన దిన అభివృద్ధి చెందటానికి తిరుమలగిరి కి వాయుపట్టు వ్యవసాయ మార్కెట్ వ్యవసాయ మార్కెట్లో ప్రస్తుతం దాంట్లో ఫ్రూట్స్ మార్కెట్ నిర్మాణం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని వారి సందర్భంగా ప్రశ్నించడం జరిగింది. వ్యవసాయ మార్కెట్లో మంచి సీజన్లో ధాన్యం వస్తే రైతులు ఆ స్థలం సరిపోక ఒకపక్క ఇబ్బందులు పడుతూ ట్రాక్టర్ల మీదనే దాన్ని ఉంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు గుర్తుకు చేశారు. మున్సిపల్ అధికారులు అయినా కూడా ప్రజాప్రతినిధులు ఆ స్థలములో ఫుడ్ మార్కెట్ కట్టి అసలు మార్కెట్ స్థలం కూడా చిన్నదిగా అయితే మార్కెట్ యార్డ్ కి ఇబ్బందులు తప్పవని వారు హెచ్చరించారు. ఇది కూడా ప్రజలు ఆలోచించవలసి ఉన్నది తిరుమలగిరిలో మిషన్ భగీరథ నీళ్ల ట్యాంకులు కట్టడానికి అనేకమైన స్థలము ఉంది. తిరుమలగిరిలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు సరైన టౌన్ ప్లానింగ్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అంతేకానీ ప్లానింగ్ లేకుండా మున్సిపాలిటీ స్థలాలు వృధా చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించే ప్రయత్నాలు మానుకోకపోతే మున్సిపాలిటీలో ఉన్న ప్రజలందరినీ కలుపుకొని ఈ సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు అధికారులను హెచ్చరించారు.

## విద్యుత్ షాక్ కు గురై చికిత్స పొందుతు వ్యక్తి మృతి

- వెలిజర్ల గ్రామ వెంకటేశ్వర హేచరీస్ లో ఘటన..
- వెంకటేశ్వర హ్యాచరీస్ పరిశ్రమ యజమాన్యం న్యాయం చేయాలని గ్రామస్తుల డిమాండ్



వారధి న్యూస్, షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం వెలిజర్ల గ్రామంలో వెంకటేశ్వర హ్యాచరీస్ లో చోటుచేసుకున్న విషాదకర సంఘటనలో, గత రెండు రోజుల క్రితం కరెంట్ రిపేర్ చేస్తుండగా కరెంట్ షాక్ కు గురైన చంద్రశేఖర్ రెడ్డి చికిత్స పొందుతూ మరణించారు. వెంటనే తోటి కార్మికులు అతడిని ఆసుపత్రికి తరలించగా, హైదరాబాద్ సనత్ నగర్ ఈఎస్ఐ హాస్పిటల్లో రెండు రోజుల పాటు చికిత్స పొందిన తర్వాత, చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి తన భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం కొనసాగిస్తూ, గత పది సంవత్సరాలుగా హ్యాచరీస్ లో పనిచేస్తున్నారు. వెంకటేశ్వర హ్యాచరీస్ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో కరెంట్ షాక్ గురికావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కంపెనీ యజమాన్యం తగిన నష్టపరిహారం చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి కంపెనీలో ఎనలేని సేవలు అందించారు. అలాంటి వారిని గుర్తించు సరైన న్యాయం అందిస్తారని ఆశ భవం వ్యక్తం చేశారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి జూపల్లి కృష్ణారావు

వారధి న్యూస్, కొల్లాపూర్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయన నివాస గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి పాలమూరు జిల్లా రాజకీయ పరిస్థితులపై ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. అదేవిధంగా ఈనెల 27, 28, 29 తేదీలలో కొల్లాపూర్ పట్టణంలో ఆర్ ఐ డి ఉన్నత పాఠశాల కళాశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించే ఆత్మీయ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆహ్వానం పలికారు. దీని పట్ల ఆయన సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఉత్సవాలకు హాజరవుతారని ఆయన మంత్రి జూపల్లి తో పేర్కొన్నారు. ఇప్పటికే కొల్లాపూర్ పట్టణంలో ఆర్ ఐ డి ఉన్నత పాఠశాలను కళాశాల నుపూర్వ విద్యార్థులు సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. మూడు రోజులపాటు నిర్వహించే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉత్సవాల్లో పాల్గొనే వారందరికీ పట్టణంలోని సురభి సంస్థానాధీశుల కోటలో కోట భవనం ముందు భాగం లోఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా కొల్లాపూర్ పట్టణంలోని ప్రధాన రహదారి వెంట డివైడర్లపై ప్రస్తుతం ఉన్న మొక్కలను తొలగించి నూతన మొక్కలను ఏర్పాటు చేయడంతో పాటు సురభి సంస్థానాధీశుల కోటకు విద్యుత్ లైట్ల అలంకరణ పట్టణ సుందరీకరణ చేపట్టనున్నారు.

## 2 లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి

- రైతు భరోసా ఖరీఫ్ రవి కలిపి 15 వేల రూపాయలు రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలి.
- రైతులు పండించిన పంటలన్నిటికీ న్యాయమైన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వమే విస్తృతంగా కొనుగోలు చేయాలి
- రైతులు పండించిన పంటలకు 500 బోనస్ చెల్లించి స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కనీస మద్దతు ధర చట్టం చేయాలి
- గిట్టుబాటు ధరలు ఇవ్వాలి.
- ఎఐపికెఎస్ జిల్లా అధ్యక్షుడు కే రాజన్న

వారధి న్యూస్, వనపర్తి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న ఇంతవరకు రైతులకు ఇచ్చిన హామీలు అమలు కావట్లేదని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(%గూ ఖ్రాఖూ%) వనపర్తి జిల్లా అధ్యక్షులు కే రాజన్న అన్నారు. వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కే రాజన్న మాట్లాడుతూ రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షలు రుణమాఫీ వెంటనే అమలు చేయాలని. ఖరీఫ్ -రబ్బి సీజన్లను కలిపి 15000 రూపాయలు రైతులకు ఖాతాలు వేయాలని. 58 సంవత్సరాలు దాటిన రైతులకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని దొడ్డు, సన్న ధాన్యం తో పాటు అన్ని పంటలకు 500 బోనస్ చెల్లించాలని రైతు బీమా, పంటల బీమాకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి అమలు చేయాలని, ధరణి సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల దగ్గర రైతుల నుండి తరపు లెక్కల రెండున్నర కిలోల వడ్లను తీసుకునే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య జిల్లా నాయకులు వాసిరెడ్డి మనివర్ధన్ నగేష్ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలఅన్న నాయకులు వెంకటేష్, అరుణ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.




## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



వారధి న్యూస్ ,జవహర్ నగర్: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూరు సింగాయపల్లి అడవి ప్రాంతంలో లభ్యమైంది. సబ్ ఇన్స్పెక్టర్ రాములు నాయక్ తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్టోబర్ 31న గురువారం రోజున కౌకూరు అటవీ ప్రాంతంలో మగ వ్యక్తి మృతదేహం చెట్టుకు ఉరివేసుకొని కనిపించినట్లు స్థానిక ప్రజలు తెలిపారు. వెంటనే 100కు డయల్ చేయగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని కిందికి దించి పరిశీలించారు. మృతుడు సుమారు 40 నుంచి 45 ఏళ్ల మధ్యన వయసు ఉంటుందని తెలిపారు. మృతుడు చామన ఛాయా రంగులో ఉండి రెడ్ బ్రౌన్ కలర్ టీ షర్టు వేసుకొని చెట్టుకు ఉరి వేసుకొని కనిపించాడని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ధావకానకు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిపిన వారు 87125799 61 నెంబర్లో సంప్రదించాలని సిఐ సైదయ్య తెలిపారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com




## రాష్ట్రంలో బిసిలకు చట్ట సభల్లో
# 42% రిజర్వేషన్లను కల్పించాలి

**బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ**

**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** తెలంగాణలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు గత 76 సంవత్సరాలుగా వెనుకబడి ఉన్నారని,తెలంగాణ రాష్ట్రంలో బిసి లకు చట్ట సభల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి లకు ఇస్తున్న పథకాలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ బిసి సంక్షేమ సంఘం నాయకులు శుక్రవారం తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ నిరంజన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారికి ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల వారితో పోల్చుకుంటే 76 సంవత్సరాల నుండి అన్యాయం జరుగుతున్నదని తెలిపారు. ప్రధానంగా గత పది సంవత్సరాల కాలంలో బిసి-ఎం.బి.సి కార్పొరేషన్ లు ఏర్పాటు చేసినప్పటికీ అమలు విషయానికి వస్తే చాలా అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి-ఎం.బి.సిలను బాగు పరుస్తామని చెప్పిన గత ప్రభుత్వం ఎలాంటి సబ్సిడీ రుణాలు ఇవ్వకపోవడం తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన కులవృత్తుల వారు నానా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. బిసిల బతుకు దుర్భరంగా మారాయని,కుల వృత్తులకు ఆదరణ కరువైందని,ఇప్పటికైనా ప్రతిపాదిస్తున్న అంశాలను పరిగణలోకి తీసుకొని వాటి అమలుకు తగు చట్ట పరిధిలో చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని కులవృత్తుల వారికి బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని, ఉద్యోగులకు ప్రమోషన్లలో 42% రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో జనగణనతో పాటు కులగణనను చేపట్టి చట్టబద్ధత కల్పించాలని,పార్టీలకు అతీతంగా ఆయా పార్టీలలో పని చేస్తున్న బిసి నాయకులకు తప్పకుండా వారికి 42% రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర,జిల్లా స్థాయి నామినేటెడ్ పదవులు అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ,నియోజకవర్గ అధ్యక్షురాలు బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు గుంటి గంగారాం, బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నులుగొండ సురేష్, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బిసి నాయకులు పాల్గొన్నారు.



## జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను
# తప్పులు లేకుండా నిర్వహించాలి

- **కుటుంబ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలి**
- **జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్..**

**వారధి న్యూస్ , జగిత్యాల ప్రతినిధి :** జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ఎటువంటి తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా కేంద్రంలోని చిలుకవాడ,పోచమ్మ వాడ, అరవింద్ నగర్,మల్యాల మండలంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి,రాజకీయ,కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేస్తున్నారో కలెక్టర్ పరిశీలించారు. గ్రామాల్లో అధికారులు ఇచ్చిన మ్యాప్ ఆధారితంగా నాలుగు జోన్లుగా విభజించి, అధికారులు సమన్వయంతో సమగ్ర కుటుంబ సర్వేను ఎటువంటి తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే అయిన ప్రతి ఇంటి గోడపైన ఖచ్చితంగా స్టిక్కర్ అంటించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ వారికి కేటాయించిన బ్లాకులలోని ప్రతి కుటుంభానికి సంబంధించి షెడ్యుల్ పార్ట్-వన్ టూ లలోని 75 ప్రశ్నలతో కూడిన కుటుంబ వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ప్రతి ఇంటిలోని వారితో గౌరవంగా,హుందాగా వ్యవహరించి, ప్రతి కుటుంబం నుండి స్పష్టత కల్గిన, నిజాయితీతో కూడిన సమాధానాలను సేకరించాలని అన్నారు. సర్వే యొక్క ప్రధాన ఉద్దేశం పై ప్రజలకి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సర్వే జరుగుతున్న సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. ప్రభుత్వము సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్ణీత సమయము లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి,మెప్మా ఏ. ఓ. శ్రీనివాస్, తహసిల్దార్, పాల్గొన్నారు.

# ఇంట్లోకి సంపద రావాలంటే
## డోర్ మ్యాట్ కింద దీన్ని ఉంచాల్సిందే!

మన ఇంట్లోకి సంపద కలగాలని మనం నిత్యం లక్ష్మీదేవికి పూజలు చేస్తుంటాం. లక్ష్మీదేవిని పూజించడం వల్ల సకల సంపదలను ప్రసాదిస్తుందని భావిస్తాం. ఈ క్రమంలోనే లక్ష్మీదేవికి పెద్ద ఎత్తున పూజలు చేస్తుంటారు. అదేవిధంగా మన ఇంట్లో సంపద కలగాలంటే మన ఇంటి నిర్మాణం చేపట్టేప్పుడు కూడా చాలామంది వాస్తు నియమాలను పాటిస్తూ వాస్తు ప్రకారం ఇంటి నిర్మాణం చేపడతారు. అయితే ప్రస్తుత కాలంలో చాలా మంది అపార్ట్మెంట్లను కొనుగోలు చేసి వాటిలో ఉండటం వల్ల కొన్ని వాస్తు లోపాలు తలెత్తుతుంటాయి. ఈ క్రమంలోనే వాస్తుకు అనుగుణంగా ఆ ఇంటిని మార్చుకుంటారు. అయితే కొందరు వాస్తు ప్రకారం ఇంటి నిర్మించినప్పటికీ ఎన్నో కష్టాలు పడుతూ డబ్బులను సంపాదిస్తున్నప్పటికీ కూడా ఆ ఇంటిలో డబ్బు నిల్వ ఉండదు. వచ్చినవి వచ్చినట్టు వృథాగా ఖర్చు అవుతూ ఉంటాయి. ఈ విధంగా డబ్బు ఇంట్లో నిలవని వారు మన ఇంట్లో కొన్ని నియమాలను పాటించడం వల్ల సంపద కలుగుతుంది. మరి ఏ విధమైన నియమాలను పాటించాలి అనే విషయానికి వస్తే.. మన ఇంట్లో ప్రధాన ద్వారం ఎంతో అందంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలి. అలాగే గుమ్మం దగ్గర డోర్ మ్యాట్ ను గుమ్మం లోపల ఉంచాలి. అది కూడా నలుపు రంగు అయితే ఇంటిపై ఎలాంటి దృష్టి పడకుండా కాపాడుతుంది. ఇక ఈ డోర్ మ్యాట్ కింద



పటిక బెల్లం పౌడర్, లేదా పలుచని వస్త్రంలో కొద్దిగా పటిక బెల్లం కట్టి డోర్ మ్యాట్ మధ్యభాగంలో ఉంచడం వల్ల మన ఇంటిలో ప్రతికూల పరిస్థితులు తొలగిపోయి అనుకూల వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయి. ఈ క్రమంలోనే మన ఇంట్లో ఆర్థిక ఎదుగుదల ఉంటుందని వాస్తు శాస్త్ర నిపుణులు చెబుతున్నారు.

# శుక్రవారం రోజు ఇలా చేయండి..
## డబ్బే డబ్బు.. చేతిలో నిలిచిపోతుంది..!

మన ఇంట్లో అందరికీ ఆర్థిక సమస్యలు పోవాలన్నా.. ఇంట్లో ధనం నిలవాలన్నా.. సంపద చేకూరాలన్నా అందుకు లక్ష్మీదేవి అనుగ్రహం ఉండాలన్న విషయం విదితమే. లక్ష్మీదేవి అనుగ్రహిస్తేనే మనకు సంపదలు లభిస్తాయి. అందువల్ల ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఆమెను పూజించాల్సి ఉంటుంది. ఇక శుక్రవారం రోజు తెల్లవారుజామున తలస్నానం చేసి, తెల్లని వస్త్రాలను ధరించి లక్ష్మీదేవిని పూజించాలి. అనంతరం తామరపూలతో అలంకరించబడిన లక్ష్మీదేవిని వివిధ రూపాలలో దర్శించి శ్రీ సూక్తం పఠించాలి. ప్రతి శుక్రవారం ఇలా చేయడం వల్ల ఇంట్లో సుఖ సంతోషాలు వెల్లివిరిస్తాయి. సంపదలు పెరుగుతాయి. ఎవరి జాతకంలో అయినా శుక్రుడు బలహీనంగా ఉంటే శుక్రవారాల్లో ఆవు నెయ్యిని ఆలయానికి దానం చేయాలి. దీంతో శుక్రుడు బలవంతుడవుతాడు. సంపదలను ఇస్తాడు. శుక్రవారం నల్లచీమలకు చక్కెర పెట్టడం వల్ల కష్టాలు తొలగిపోతాయి. బాధల నుంచి విముక్తి లభిస్తుంది. ఇంట్లో భార్యాభర్తల మధ్య గొడవలు ఎక్కువగా ఉంటే శుక్రవారం పూట లవ్ బర్డ్స్ పెయింటింగ్స్ లేదా పోస్టర్సను ఇంట్లో




పెట్టుకోవాలి. దీంతో వారి మధ్య కలహాలు తగ్గుతాయి. దాంపత్యం అన్యోన్యంగా ఉంటుంది. అలాగే శుక్రవారం రోజు లక్ష్మీ దేవికి ఉపవాసం ఉండడం, పింక్ రంగు దుస్తులను ధరించడం లేదా ఆ రంగులో ఉండే చేతి రుమాలును దగ్గర ఉంచుకోవడం, లక్ష్మీదేవికి ఇష్టమైన తామరపువ్వులు, శంకువు, దండలను అలంకరించడం.. వంటి పనులను చేయాలి. దీంతో లక్ష్మీ దేవి సంతోషించి అనుగ్రహిస్తుంది. ఆర్థిక సమస్యలు పోయి ధనం లభిస్తుంది. డబ్బు చేతిలో నిలకడగా ఉంటుంది.

# ఇంట్లో ఈ మొక్కను పెంచండి..
## ఆర్థిక సమస్యలు పోతాయి..!



మనం ఆనందంగా ఉండడానికి, ఆరోగ్యం ఎంత ముఖ్యమో. డబ్బులు కూడా అంతే ముఖ్యం. అయితే, చాలా మంది ఆర్థిక ఇబ్బందులు వలన, సతమతమవుతూ ఉంటారు. ఆర్థిక ఇబ్బందుల వలన సంతోషంగా ఉండలేరు. వాస్తు ప్రకారం, చిన్న చిన్న పనులు కూడా పెద్ద ప్రభావాన్ని చూపిస్తాయి అన్న విషయం మనకు తెలుసు. వాస్తు ప్రకారం ఇలా చేస్తే, ఆర్థిక ఇబ్బందులు ఎన్ని వున్నా కూడా పోతాయి. ఎంతో సంతోషంగా ఉండచ్చు. డబ్బు బాధే అస్సలు ఉండదు. ఆఫీస్‌లో, ఇంట్లో ఉంచడానికి కొన్ని రకాల మొక్కలు మంచిది అని వాస్తు శాస్త్రం అంటోంది. ఈ మొక్కలని కనుక ఇంట్లో పెట్టినట్లయితే, సుఖ సంతోషాలు కలుగుతాయి. ఇంట్లో ప్రతికూల శక్తి తొలగిపోతుంది. అనుకూల శక్తి ప్రవేశిస్తుంది. వాస్తు ప్రకారం, మనం నడుచుకుంటే, ఎంతో మంచి జరుగుతుంది. ఆర్థిక సమస్యల నుండి కూడా దూరంగా ఉండవచ్చు. క్రాసులా మొక్క ఇంట్లో ఉండడం వలన ఆనందం, శ్రేయస్సు, శాంతి కలుగుతాయి. ఆర్థిక సమస్యలు, అప్పులు బాధలు వంటివి ఉండవు. క్రాసులా మొక్క చిన్నదైనా ఇంట్లో పెద్ద ప్రభావాన్ని చూపిస్తుంది. ఈ మొక్క ఇంట్లో ఉంటే, డబ్బులుకి లోటు ఉండదు. ఇంటి ముఖద్వారం దగ్గర, ఈ మొక్కని పెట్టండి. శాంతి పొందడమే కాకుండా, దంపతులు మధ్య ప్రేమానురాగాలని కూడా పెంచుతుంది. ప్రధాన ద్వారానికి కుడివైపున ఈ మొక్క పెడితే, చాలా మంచి జరుగుతుంది. లక్ష్మీదేవి చాలా సంతోషపడుతుంది.

ఈ మొక్కని ఇలా ఉంచితే, శుభప్రదం. ఇంట్లో ఆర్థిక సమస్యలను కూడా తొల గించుకోవచ్చు. చాలామంది ఆర్థిక ఇబ్బందులు కారణంగా, బాధపడుతూ ఉంటారు. అటువంటి వాళ్ళు, ఈ చిన్న వాస్తు చిట్కా ని ట్రై చేయడం మంచిది. ఆర్థిక బాధల నుండి దూరంగా ఉండవచ్చు. సుఖసంతోషాలతో ఉండొచ్చు.



## గర్ల్‌ఫ్రెండ్ వేరొకరితో రిలేషన్ షిప్‌లో ఉందా..!

ఇద్దరు వ్యక్తులు సన్నిహిత సంబంధంలో ఉన్నప్పుడు మీ గర్ల్ ఫ్రెండ్ వేరే వ్యక్తితోను సన్నిహితంగా మెలిగితే మనకి చాలా బాధ అనిపిస్తుంది. అయితే ఆ విషయం మనకు రుజువు కానప్పుడు డైరెక్ట్ గా అడగలేము. నిర్ధారణకి రానప్పుడు కొన్ని సంకేతాల ద్వారా అసలు విషయాన్ని గ్రహించవచ్చు. ముందుగా ఆమె గతం కన్నా భిన్నంగా ఉంటుంది. మీ గర్ల్‌ఫ్రెండ్ మూడీగా ప్రవర్తిస్తున్నట్లు మీకు అనిపిస్తే, ఆమె చికాకుగా ఉంటే, ఆమె మీతో ఎటువంటి కారణం లేకుండా గొడవలు పెట్టుకోవడానికి ప్రయత్నిస్తుంటే ఏదో జరుగుతుందని అనుమానించాలి. మీ గర్ల్ ఫ్రెండ్ కంట్లోకి చూసి మాట్లాడలేకపోతుంటే, మీరు మాట్లాడుకుంటున్న సమయంలో ఆమె ముఖం ఎర్రగా మారిందంటే ఏదో జరుగుతుందని అనుకోవాలి. మీ గర్ల్ ఫ్రెండ్ ఏదో ఆలోచనల్లో కూరుకుపోయి, ఏ విషయాన్ని మీతో పంచుకోకుండా ఉంటే మిమ్మల్ని మోస చేస్తుందని ధృవీకరించు కోవచ్చు. మీ స్నేహితురాలు ఎవరికి మెసేజ్‌లు పంపుతోంది మరియు ఎవరికి కాల్ చేస్తోంది అనే విషయంలో చాలా తెలివిగా వ్యవహరిస్తుంటే దానిని హెచ్చరికలా భావించాలి. ఆమె తన ఫోన్‌ని ఎవరికి ఇవ్వకుండా, ఎవరిని టచ్ చేయనివ్వకపోతే కొంత అనుమానించాల్సి వస్తుంది. మీ గర్ల్‌ఫ్రెండ్ అకస్మాత్తుగా అందంగా రెడీ అవ్వడం, వస్త్రధారణలపై ఎక్కువ శ్రద్ధ చూపడం ప్రారంభించిందని మీకు అనిపిస్తే ఏదో జరుగుతుందని అనుమానించాలి. మీ స్నేహితురాలు అకస్మాత్తుగా మీ ఆచూకీ గురించి మరింత అడగడం ప్రారంభిస్తే అనుమానించాల్సి ఉంటుంది. మీరు ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు, ఎప్పుడు వస్తారు వంటివి అడుగుతుంది అంటే తప్పక ఏదో జరుగుతుందని అర్థం చేసుకోవాలి. ఆమె తన ప్రియుడితో దొరకకుండా ఉండేందుకు ఇవన్నీ అడుగుతుందని భావించాలి. మీ భాగస్వామి మీతో వింతగా ప్రవర్తించడం, చీటికి మాటికి గొడవలు పడడం, ఏదో ఒక విషయం తీసి చిరాకు పడడం వంటివి చేస్తే అనుమానించక తప్పదు.

## డెంగ్యూ వ్యాధితో బాలుడు మృతి



**వారధి న్యూస్, నాగర్ కర్నూలు బ్యూరో :** నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునూతల మండల ంలోని మర్రిపల్లి గ్రామంలో శశివర్ధన్ అనే బాలుడు డెంగ్యూ వ్యాధితో శుక్రవారం మృతి చెందాడు. తీవ్ర జరంతో బాధపడుతూ హైదరాబాద్ లో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాలుడి మృతితో గ్రామంలో విషాదఛా యలు అలుముకున్నాయి. వర్షాకాలంలో పరిసరాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
Public Voice
స్పందన

# కిషన్‌రెడ్డికి జాతీయ సేవా రత్న అవార్డు



**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** అంజలీ మీడియా గ్రూపు ,అందరి టీవీ 10 వ వార్షికోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని కాకతీయ పురస్కారాల పేరిట ఏర్పాటు చేసిన అవార్డుకు జగిత్యాల కు చెందిన సీనియర్ పాత్రికేయులు ఎన్న కిషన్ రెడ్డి ఎంపికయ్యారని అంజలి మీడియా చైర్మన్ కామిశెట్టి రాజు,ఆర్గనైజర్ కూచన నాగజ్యోతిలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఎంపిక చేశామని అందులో మాజీ సర్పంచ్,పాత్రికేయుడు కిషన్ రెడ్డి చేస్తున్న సామాజిక సేవలను గుర్తించామని ఆయన తో పాటు జగిత్యాల జిల్లానుండి మరో ఐదుగురు అవార్డులు అందుకొనున్నారని వారు చెప్పారు. జిల్లాలోని బుగ్గారం కు చెందిన నక్క రాజు ఆధ్యాత్మిక,విద్య రంగంలో విశిష్ట సేవాలందిస్తున్నందున ఆయనకు కాకతీయ మహానంది అవార్డు,ట్రాక్ సింగర్ మాన్యం రవికుమార్,ఆపదలో ఉన్నవారికి రక్త దానాలను ప్రోత్సహిస్తున్న చింత సుధీర్, వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న కోరుట్లకు చెందిన గాండ్ మధురిమ, జగిత్యాలకు చెందిన పడాల మమత,రక్తదానాలు చేయించ డంలో ధాతలను ప్రోత్సహిస్తున్న కోరుట్ల గణేష్‌లు అవార్డులు తీసుకుంటున్నారని వివరించారు. హన్మంకొండలోని నెరేళ్ల వేణుమాధవ్ ఆడిటోరియంలో నేడు అవార్డులను ప్రముఖులచే ప్రధానం చేయనున్నామని రాజు, నాగజ్యోతిలు వివరించారు.

# కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం




**వారధి న్యూస్ మహబూబ్‌నగర్ :** పేదల తిరుపతిగా కొలిచే శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు నవంబర్ 2 నుండి ప్రారంభమవుతునందున శుక్రవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రికను అందించిన దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి సీఎంరేవంత్ రెడ్డిని ఆహ్వానించారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కురుమూర్తి స్వామి పాలకమండలి చైర్మన్ కవిని గోవర్ధన్ రెడ్డి ఈవో మాధనేశ్వర్ రెడ్డి ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన జగిత్యాల గర్ల్స్ హై స్కూల్ విద్యార్థి అభిలాష్




**వారధి న్యూస్, జగిత్యాల ప్రతినిధి :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 17 బాస్కెట్ బాల్ పోటీలకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ విద్యార్థి ఉప్పులేటి అభిలాష్ ఎంపికయ్యారు. ఈ నెల 2 వ తేదీ నుండి 4వ తేదీ వరకు మహబూబాద్ జిల్లా కేస సముద్రంలో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంటులో ఈ విద్యార్థి పాల్గొననున్నట్లు పాఠశాల పిడి రాధిక తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామానుజం, ఉపాధ్యాయ సంఘ నాయకుడు బోనగిరి దేవయ్యలు విద్యార్థికి ప్రోత్సాహకరంగా రవాణా ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజాక్ ,శ్రీనివాసరెడ్డి, కరుణాకర్, రాజేందర్ కుమార్, ఉమారాణి, సారా బేగంలు విద్యార్థిని అభినందించారు

# బీపీఎల్ వ్యవస్థాపకుడు నంబియార్ కన్నుమూత



**బెంగుళూరు :** ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ బీపీఎల్ వ్యవస్థాపకుడు టీపీజీ నంబియార్ (95) కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలు కారణంగా గురువారం తెల్లవారుజామున బెంగళూరులోని ఆయన నివాసంలో తుది శ్వాస విడిచారు. కొంతకాలంగా ఆరోగ్యం బాగోలేదని.. ఈ కారణం చేతనే నంబియార్ చనిపోయినట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఈ మేరకు నంబియార్ అల్లుడు, బీజేపీ నేత రాజీవ్ చంద్రశేఖర్ ఎక్స్ ట్విట్టర్ ద్వారా తెలియజేశారు. బీపీఎల్ అనేది.. భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ వస్తువుల్లో ఒక బ్రాండ్. ఎన్ని కంపెనీలు వచ్చినా.. నేటికీ బీపీఎల్‌కి మంచి ప్రజాదారణ ఉంది. బీపీఎల్ అంటే బ్రిటీష్ ఫిజికల్ లేబొరేటరీస్. నంబియార్ తొలుత యూఎస్, యూకేలో సుదీర్ఘ కాలం పని చేశారు. అటు తర్వాత భారత్‌లో నమ్మకమైన ఉత్పత్తులను అందించాలన్న ఉద్దేశంతో బీపీఎల్ కంపెనీని ప్రారంభించారు. ఎలక్ట్రానిక్స్‌లో బీపీఎల్ అనేది ఒక బ్రాండ్‌గా ముద్రపడిరది. గృహోపకరణాలు అంటే ముందుగా గుర్తుకొచ్చేది బీపీఎల్ అంటే అతిశయోక్తి కాదు. 1963లో కేరళలోని పాలక్కాడ్‌లో స్థాపించబడిరది. ప్రధాన కార్యాలయం కర్ణాటకలోని బెంగళూరులో ఉంది. తొలుత బీపీఎల్ కంపెనీ.. ఆర్మీకి రక్షణ పరికరాలను తయారు చేసింది. అటు తర్వాత ఎలక్ట్రానిక్స్‌లోకి ప్రవేశించింది. 1990లో బీపీఎల్ ఎలక్ట్రానిక్స్ ఒక రేంజ్‌లోకి దూసుకెళ్లింది. ప్రముఖ శక్తిగా ఎదిగింది. టీవీ, ఫోన్ మార్కెట్ ఆధిపత్యంలో బీపీఎల్ భారతదేశంలో టాప్ 10లో ఒకటిగా నిలబడిరది. ఇంతటి ఘనకీర్తికి కారణమైన నంబియారు గురువారం తుది శ్వాస విడిచారు.

## దీపావళి రోజున నష్టాలతో
# ముగిసిన స్టాక్ మార్కెట్



దీపావళి రోజున కూడా దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఎలాంటి మెరుపులు లేవు. వరుసగా రెండో రోజు కూడా నష్టాలతోనే ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్‌లోని మిశ్రమ సంకేతాలు, అమెరికా ఎన్నికల అనిశ్చితి కారణంగా మన మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపించింది. దీంతో గురువారం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు.. కొద్దిసేపటికే నష్టాల్లో ట్రేడ్ అయ్యాయి. ఇక ముగింపులో సెన్సెక్స్ 553 పాయింట్లు నష్టపోయి 79, 389 దగ్గర మ-ుగియగా.. నిఫ్టీ 135 పాయింట్లు నష్టపోయి 24, 205 దగ్గర ముగిసింది. ఇక రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే రూ.84.08 దగ్గర ముగిసింది. నిఫ్టీలో అత్యధికంగా నష్టపోయిన వాటిలో టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రో ఉండగా.. సిప్లా, ఎల్ అండ్ టీ, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, హీరో మోటోకార్ప్, ఒఎన్‌జీసీ లాభపడ్డాయి. రంగాల్లో ఐటీ ఇండెక్స్ దాదాపు 3 శాతం, ఎఫ్‌ఎంసీజీ ఇండెక్స్ దాదాపు 1 శాతం, బ్యాంక్ ఇండెక్స్ 0.5 శాతం క్షీణించాయి. అయితే ఫార్మా, మీడియా సూచీలు 1.5 శాతం చొప్పున పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం క్షీణించగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1.6 శాతం పెరిగింది. ఇక దీపావళి సందర్భంగా శుక్రవారం మార్కెట్లకు సెలవు ప్రకటించబడిరది.

# మారుతీ జిమ్నీపై రూ.2.30 లక్షలు

## థార్‌పై రూ.1.25 లక్షల తగ్గింపు!



ఫెస్టివల్ సీజన్‌లో తమ అమ్మకాలను పెంచుకునేందుకు ప్రస్తుతం కార్ల కంపెనీలు భారీ డిస్కౌంట్లను ఆఫర్ చేస్తున్నాయి. దీని వల్ల నేరుగా కస్టమర్లు లబ్ది పొందుతారు. అమ్మకాలు చాలా బలహీనంగా ఉన్న కార్లపై కార్ కంపెనీలు గరిష్ట తగ్గింపును ఇస్తున్నాయి. ప్రస్తుతం మారుతీ సుజుకి, టయోటా, మహీంద్రా కార్లపై మంచి తగ్గింపులు లభిస్తున్నాయి. మీరు కొత్త కారు కొనాలని ఆలోచిస్తున్నట్లయితే.. ఏ కారుపై ఎంత తగ్గింపు లభిస్తుందో ఇక్కడ తెలుసుకోవచ్చు. మారుతి సుజుకి ప్రస్తుతం అమ్మకాలను పెంచుకోవడానికి అత్యంత విజయవంతం కాని %రీఖప% 'జిమ్నీ'పై మంచి తగ్గింపులను అందిస్తోంది. జిమ్నీ అమ్మకాలు నిరంతరం పడిపోతున్నాయి. ఈ వాహనం పేలవమైన డిజైన్, అధిక ధరతో కూడిన డిజైన్ కారణంగా వినియోగదారులు దీనిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపటంలేదు. మారుతి జిమ్నీ జీటా, ఆల్ఫా వేరియంట్‌లు వరుసగా రూ. 1.75 లక్షలు, రూ.2.30లక్షల తగ్గింపును పొందుతున్నాయి. ఇంజన్ గురించి మాట్లాడుకుంటే.. జిమ్నీ 1.5 లీటర్ సిరీస్ పెట్రోల్ ఇంజన్‌ని కలిగి ఉంది. ఇది ఒక లీటర్‌లో 16.94 కిలోమీటర్ల వరకు మైలేజీని అందిస్తుందని కంపెనీ పేర్కొంది. ఇది 4 వీల్ డ్రైవ్‌తో వస్తుంది. అయితే మారుతీ సుజుకీ ఎంత డిస్కౌంట్ ఇచ్చినా అమ్మకాలు పెంచుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. మీరు ఈ నెలలో మహీంద్రా థార్ 4ఐ4 కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నట్లయితే ఈ అవకాశం మీకు ఖచ్చితంగా సరిపోతుంది. ఈ పండుగ సీజన్‌లో రూ. 1.25 లక్షల నగదు తగ్గింపు, రూ.25,000 విలువైన ఉపకరణాలు అందుబాటులో ఉన్నాయి. ఈ వాహనం ధర రూ.11.35 లక్షల నుంచి ప్రారంభమవుతుంది. ఈ తగ్గింపు దాని 2 డోర్ మోడల్‌పై ఉంది. టయోటా తన కార్లపై డిస్కౌంట్ ఆఫర్లను ప్రవేశపెట్టింది. ఈ పండుగ సీజన్‌లో టయోటా ఇన్నోవా క్రిస్టాపై రూ.లక్ష వరకు నగదు తగ్గింపును అందిస్తోంది. ఇది కాకుండా ఫార్చ్యూనర్ రూ. 1 లక్ష వరకు ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు రూ. 30,000 నగదు తగ్గింపు ప్రయోజనాన్ని కూడా పొందుతోంది. ఫార్చ్యూనర్ లెజెండర్‌లో రూ.75వేల నగదు తగ్గింపు, రూ.లక్ష ఎక్స్ఛేంజ్ బోనస్, అదనపు యాక్సెసరీస్ ప్యాకేజీ కూడా అందుబాటులో ఉన్నాయి. మీరు టయోటా క్యామ్రీని కొనుగోలు చేస్తే ఈ కారుపై 5 సంవత్సరాల వారంటీతో పాటు రూ.లక్ష ఎక్స్ఛేంజ్ బోనస్, రూ.50వేల కార్పొరేట్ తగ్గింపు ఇవ్వబడుతుంది.

# బ్యాంకింగ్, ఫార్మా షేర్లలో ఒత్తిడి

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి కొనసాగుతోంది. బ్యాంకింగ్, ఫార్మా రంగాల్లో అమ్మకాల వెల్లువతో బుధవారం నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ 80వేల దిగువకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూలతలకు తోడు దేశీయంగా ఎలాంటి సానుకూలతలు కానరాకపోవడంతో రోజంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ 426.85 పాయింట్లు పతనమై 79,942.18కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 126 పాయింట్లు పతనమై 24,341 వద్ద ముగిసింది. ఉదయం నష్టాల్లో మొదల్కెన సూచీలు.. ఏ దశలోనూ కోలుకోలేదు. దాదాపు 2,787 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 978 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో సిప్లా, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ట్రెంట్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా కన్స్యూమర్, హీరో మోటోకార్ప్, బ్రిటానియా ఇండిస్ట్రీస్, మారుతీ సుజుకీ లాభపడ్డాయి. ఎఫ్‌ఎంసిజి, క్యాపిటల్ గూడ్స్, మీడియా రంగాలు వరుసగా 0.5 నుంచి 2 శాతం పెరిగాయి. బ్యాంక్, ఫార్మా, ఐటీ ఒకశాతం వరకు పతనమయ్యాయి. బిఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ యథాతథంగా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగింది.

# ఓలా ఎలక్ట్రిక్ కీలక నిర్ణయం!



భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్ ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగింది. పెట్రోలు, డీజిల్ ధరల భారం తగ్గుతుందన్న కారణంతో చాలా మంది వీటిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. మార్కెట్ ప్యాట్రన్ కు అనుగుణంగా.. కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా.. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థలు పోటీగా ఎలక్ట్రిక్ వాహనాలను మార్కెట్ లోకి విడుదల చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ స్కూటర్‌లకు డిమాండ్‌తో పాటు ఓలా ఎలక్ట్రిక్ మార్కెట్లో పెద్ద వాటాను కలిగి ఉన్న సంగతి తెలిసిందే. దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ 'ఓలా ఎలక్ట్రిక్' కీలక నిర్ణయం తీసుకుంది. కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు తన సర్వీస్ సెంటర్ల సామర్థ్యాన్ని 30 శాతం పెంచుకున్నట్లు తెలుస్తోంది. కొత్తగా 50కు పైగా సర్వీస్ సెంటర్స్, 500 మంది టెక్నీషియన్లను పెంచుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కస్టమర్ల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ ఈ నిర్ణయం తీసుకుంది. కస్టమర్ల కోసం తన కేంద్రాలను, శ్రామిక శక్తిని పెంచుకుంటోంది. 'ఓలా ఎలక్ట్రిక్ తన సర్వీస్ సెంటర్ల సామార్థ్యాన్ని విస్తరించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తోంది. మా వద్ద వచ్చిన అనేక సర్వీసు బ్యాక్ లాక్‌లను ఇప్పటికే మేము పూర్తి చేశాం. మూడిరట రెండొంతుల పెండిరగ్ పనులు పూ-ర్తయ్యాయి. రానున్న రోజుల్లో మిగిలిన వాటిని కూడా పూర్తి చేస్తాం. కస్టమర్ల సంతోషమే మాకు ముఖ్యం. వారికి మెరుగైన సేవలు అందించేందుకు మేం ఎల్లప్పుడూ ముందుంటాం' అని సంబంధిత అధికారి ఒకరు చెప్పారు. పెండిరగ్‌లో ఉన్న టాస్క్‌లను క్లియర్ చేయడానికి కొత్త, ఇప్పటికే ఉన్న సర్వీస్ సెంటర్‌లలో 500 కంటే ఎక్కువ టెక్నీషియన్‌లను నియమించింది. ఆటో మార్కెట్‌లో తన ఉనికిని పెంచుకోవడంలో భాగంగా ఓలా హైపర్ సర్వీస్ క్యాంపెయిన్‌ను గత సెప్టెంబర్‌లో ఓలా ఎలక్ట్రిక్ కంపెనీ ప్రారంభించింది. ఈ క్యాంపెయిన్‌లో భాగంగా ఈఏడాది డిసెంబర్ నాటికి సర్వీస్ సెంటర్ల సంఖ్యను రెట్టింపు చేయాలని చూస్తున్నట్లు సీఈఓ భవీశ్ అగర్వాల్ వెల్లడించారు. 1,000కి పైగా సర్వీస్ సెంటర్లను పెంచుతామని చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో ఓలా ఎలక్ట్రిక్ సంస్థ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల అమ్మకాల్లో అగ్రస్థానంలో ఉంది. ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థలు హీరో మోటోకార్ప్,హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా కూడా ఓలాను అధిగమించలేకపోతున్నాయి.

HDB FINANCIAL SERVICES
REIMAGINING OPPORTUNITIES

# ఐపీఓకు హెచ్‌డీబీ ఫైనాన్షియల్ రెడీ..

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు అనుబంధ హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఐపీఓకు సిద్ధమైంది. ఈమేరకు సెబీకి ప్రాథమిక పత్రాలను సమర్పించింది. ఈ ఇష్యూ ద్వారా రూ.12,500 కోట్లు సమీకరించనుంది. ఆఫర్ ఫర్ సేల్‌లో రూ.10,000 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు. తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,500 కోట్ల నిధుల్ని సమీకరించనుంది. హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌కు 94.64 శాతం వాటా ఉంది. ఐపీఓ ద్వారా సమీకరించే నిధులను మూలధన వ్యయాలకు, రుణాలు తీర్చేందుకు వినియోగించనున్నట్లు సంస్థ తెలిపింది. మిగిలిన డబ్బుల్ని వ్యాపార వృద్ధికి వెచ్చించనుంది. అప్పర్ లేయర్‌లో ఉన్న బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు మూడేళ్లలోపు స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసుకోవాలని ఆర్‌బీఐ తప్పనిసరి చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈనెల ప్రారంభంలోనే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ బోర్డు దాని అనుబంధ సంస్థ హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కు సంబంధించిన షేర్ల విక్రయానికి ఆమోదం పొందింది. జేఎం ఫైనాన్షియల్, బీఎన్‌పీ పారిబాస్, బోఫా సెక్యూరిటీస్ ఇండియా, గోల్డ్‌మన్ శాక్స్, హెచ్‌ఎస్‌బీసీ సెక్యూరిటీస్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్, జెఫ్రీస్ ఇండియా, మోర్గాన్ స్టాన్లీ, మోతీలాల్ ఓస్వాల్, నోమురా ఫైనాన్షియల్, నోమురా వెల్త్ మేనేజ్‌మెంట్, యూఎస్‌బీ సెక్యూరిటీస్ బుక్ రన్నింగ్ మేనేజర్లుగా ఉన్నారు. 2007లో స్థాపించిన బజాజ్ ఫైనాన్స్‌కు దేశీయంగా 1,680 బ్రాంచ్‌లు ఉన్నాయి. ఇదిలాఉండగా.. జూన్‌తో ముగిసిన త్రైమాసికం నాటికి కంపెనీ నికర విలువ రూ.13,300 కోట్లుగా ఉంది.

## డిబిటి ద్వారా ప్రభుత్వ ఖజానాకు
# 3.36 లక్షల కోట్లు ఆదా

కేంద్ర ప్రభుత్వం గత 8 ఏళ్లలో డైరెక్ట్ ఫండ్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) ద్వారా వివిధ పథకాల లబ్ధిదారులకు రూ.38 లక్షల కోట్లను బదిలీ చేసింది. ప్రభుత్వ ఖజానాకు 3.36 లక్షల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీని నుంచి ప్రభుత్వ ఖజానాకు రూ. 10% డబ్బు ఆదా అయిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అమెరికాలోని పెన్సిల్వేనియా యూనివర్సిటీకి చెందిన వార్టన్ బిజినెస్ స్కూల్‌లో మాట్లాడుతూ.. మధ్యవర్తుల అవసరం లేకుండా అర్హుల్కెన లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా డబ్బు బదిలీ చేయబడుతుందన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి 40 బిలియన్ డాలర్లు (రూ. 3.36 లక్షల కోట్లు) ఆదా అయ్యాయని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. "డబ్బు వృథాను అరికట్టడం చాలా ముఖ్యమని పేర్కొన్న ఆర్థిక మంత్రిగా పన్ను చెల్లింపుదారుల ప్రతి పైసా సక్రమంగా ఖర్చు అయ్యేలా చూడాలి. మనీ వృథాని అరికట్టడమే అతిపెద్ద సవాల్ అని నిర్మల అన్నారు. "భారతదేశంలో డిజిటల్ టెక్నాలజీని అవలంబించడం వల్ల డబ్బు వృథా తగ్గిందని.. మోసపూరిత లావాదేవీలు మరియు నకిలీ ఖాతాదారులను తొలగించడం సులభతరం అయిందన్నారు. సబ్సిడీ, పెన్షన్, స్కాలర్‌షిప్‌తో సహా అనేక పథకాల లబ్ధిదారులకు ద్వారా నిధులు చెల్లిస్తారు. పీఎం కిసాన్ యోజన కింద 11 కోట్ల మంది రైతులకు 3.04 లక్షల కోట్లు. నగదు బదిలీ చేయబడిరది. మా ప్రభుత్వంలోని 51 మంత్రిత్వ శాఖలు మరియు వాటి పరిధిలోని శాఖలు డిబిటి పరిధిలోకి వచ్చాయి" అని ఆర్థిక మంత్రి వివరించారు. "వివిధ పథకాల లబ్ధిదారులకే కాదు, కేంద్రం, రాష్ట్రాల మధ్య లావాదేవీలు కూడా డిజిటల్‌గా జరుగుతాయి. రాష్ట్రాలకు చెందిన వివిధ పథకాలకు కేంద్ర వాటాను అందించడానికి ఒకే మోడల్ ఖాతా వ్యవస్థ ఉంది. దీని ద్వారా రాష్ట్రాలకు నగదు బదిలీ అవుతుంది" అని చెప్పారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
FEATURES ముచ్చట

# భారీగా పెరిగిన ఆదాయం

- భారత్‌లో మరో నాలుగు స్టోర్లు
- యాపిల్ సంస్థ సీఈవో టిమ్ కుక్



**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** భారత్‌లో యాపిల్ ఐఫోన్ల విక్రయాలు ఊపందుకున్నాయి. ముంబై, ఢిల్లీలో ఉన్న రెండు స్టోర్ల ద్వారా భారీగా ఆదాయం సమకూరుతోంది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీకి ఐఫోన్ విక్రయాల ద్వారా భారత్ నుంచి వస్తోన్న ఆదా ఓయం గరిష్ఠ స్థాయికి చేరింది. దీంతో దేశవ్యాప్తంగా ఐఫోన్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని త్వరలోనే మరో నాలుగు స్టోర్లను ప్రారంభించనున్నట్లు సంస్థ సీఈవో టిమ్ కుక్ తాజాగా ప్రకటించారు. 'మొదటి త్రైమాసికంలో రెండు కొత్త స్టోర్‌లను ప్రారంభించాం. ఢిల్లీ, ముంబైలో ఈ అవుట్‌లెట్లను ఏర్పాటు చేశాం. త్వరలోనే భారత్ కస్టమర్లకు నాలుగు కొత్త స్టోర్‌లను తీసుకురాబోతున్నాం' అని యాపిల్ సీసీవో వెల్లడించారు. కాగా, కొత్త స్టోర్లను ఏయే నగరాల్లో ప్రారంభిస్తారన్న విషయాన్ని మాత్రం టిమ్ కుక్ వెల్లడించలేదు. అయితే, పుణె, బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబైలలో కొత్త స్టోర్లను నెలకొల్పనున్నట్లు యాపిల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డియర్‌డ్రి ఓబ్రియాన్ ఇటీవలే తెలిపిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం భారత్‌లో రెండు యాపిల్ స్టోర్లు మాత్రమే ఉన్న విషయం తెలిసిందే. ఒకటి ముంబైలోని బీకేసీలో ఉండగా.. మరొకటి ఢిల్లీలోని సాకేత్‌లో ఉంది. వీటిని 2023లో యాపిల్ అందుబాటులోకి తెచ్చింది. మరోవైపు సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసిక ఫలితాలను యాపిల్ తాజాగా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఐఫోన్ విక్రయాలు భారీగా పెరిగి ప్రపంచ రికార్డులను నెలకొల్పినట్లు సీఈవో టిమ్ కుక్ ఈ సందర్భంగా తెలిపారు. కంపెనీ రెవెన్యూ గతంలో కంటే 6 శాతం పెరిగి 94.9 బిలియన్ డాలర్లు అంటే రూ.7.9 లక్షల కోట్లుకు చేరినట్లు తెలిపారు. 'యాపిల్ తాజా త్రైమాసిక ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఆదాయాన్ని నమోదు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా భారీగా ఐఫోన్ అమ్మకాలు జరిగాయి. యూఎస్, యూరప్, బ్రెజిల్, మెక్సికో, ఫ్రాన్స్, బ్రిటన్, కొరియా సహా పలు దేశాల్లో రికార్డు స్థాయిలో ఆదాయం అర్జించింది. ప్రత్యేకించి భారతదేశంలో యాపిల్ ఐఫోన్ సేల్స్ గరిష్ఠాలను చేరుకున్నాయి. భారత్ నుంచి వచ్చే ఆదాయం సరికొత్త రికార్డును నెలకొల్పింది' అని టిమ్ కుక్ వెల్లడించారు.

# ఈ జ్యూస్‌లతో షుగర్ లెవెల్ కంట్రోల్ అవుతుంది!



దీపావళి పండుగ ఆనందం, దీపాలు, తీపికి చిహ్నం. ఈ సమయంలో మనమందరం చాలా స్వీట్లను తినేసి ఉంటాం. ఇది మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా మీరు చక్కెర స్థాయిని పెంచడం, తగ్గించడం వంటి సమస్యలను కలిగి ఉంటే చింతించాల్సిన అవసరం లేదు. కొన్ని ఆరోగ్యకరమైన గ్రీన్ జ్యూస్‌ల గురించి మీకు తెలియజేస్తున్నాము. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ చక్కెర స్థాయిని సమతుల్యం చేసుకోవచ్చు. వీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం. ఈ రసం మీ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. మీ చక్కెర స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. పాలకూరలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. దోసకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల శరీరంలో షుగర్ స్పైక్ అవ్వదు. దీన్ని చేయడానికి మీరు సగం దోసకాయ మరియు 1 కప్పు పాలకూర తీసుకోవాలి. ఈ రెండిరటినీ కలిపి మిక్సీలో గ్రైండ్ చేసి, నిమ్మరసం, కొద్దిగా బ్లాక్ సాల్ట్ వేసి కలిపి తాగాలి. సెలెరీ (కొత్తిమీర) తక్కువ కేలరీల ఆహారం. దీన్ని తీసుకోవడం వల్ల శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ సమతుల్యంగా ఉంటాయి. ఈ జ్యూస్ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు దీపావళి, పండుగల సమయంలో ఈ జ్యూస్ తాగవచ్చు. దీన్ని చేయడానికి మీరు ఆకుకూరలను చిన్న ముక్కలుగా కట్ చేసి, రసం తీయడానికి జ్యూసర్‌లో వేయాలి. ఆ తరువాత తేనెలో నిమ్మరసంతో కలిపి త్రాగాలి. కాకరకాయ చేదు అయినప్పటికీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఒక వరం. కాకరకాయలో ఉండే సమ్మేళనాలు ఇన్సులిన్ స్థాయిలను నియంత్రిస్తాయి.

# గోరువెచ్చని ఉప్పు నీళ్ల వల్ల ఏకంగా అన్ని రకాల ప్రయోజనాలా!




గోరువెచ్చని ఉప్పునీరు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం అందరికీ తెలిసిందే. వీటిని తరచుగా తీసుకోమని వైద్యులు సైతం చెబుతూ ఉంటారు. ముఖ్యంగా గొంతు నొప్పి జలుబు అలర్జీ వంటివి ఎక్కువగా ఉన్నప్పుడు ఈ గోరువెచ్చని ఉప్పు నీరు ఉపశమనం కలిగిస్తుందని చెబుతుంటారు.ఈ నీరు త్రాగడం వలన మీరు హైడ్రేటెడ్ గా ఉండటానికి సహాయపడుతుందట. కానీ ఉప్పు నీరు సరైన ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను నిర్వహించడానికి సహాయపడుతుంది. మానవ శరీరం ఉత్తమంగా పనిచేయడానికి, సోడియం, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియంతో సహా ఎలక్ట్రోలైట్ ల ఖచ్చితమైన సమతుల్యత అవసరం అని చెబుతున్నారు. కాబట్టి, మీరు ఉప్పు నీటిని మితంగా తీసుకుంటే, శారీరక శ్రమ సమయంలో, వేడి పరిస్థితుల్లో లేదా అనారోగ్యం సమయంలో కోల్పోయిన ఈ ముఖ్యమైన ఎలక్ట్రోలైట్ లను తిరిగి నింపడంలో ఇది సహాయపడుతుంది. మీరు ఉప్పు నీరు తాగితే మీ కండరాలు, నరాలు, శరీర వ్యవస్థలు మరింత ప్రభావవంతంగా పనిచేస్తాయని చెబుతున్నారు. అదేవిధంగా మితంగా వినియోగించినప్పుడు, ఉప్పునీరు మెరుగైన జీర్ణక్రియను ప్రోత్సహించడంలో సహాయపడుతుందట. ఉప్పు నీరు ప్రేగు కదలికలకు సహాయపడుతుందట. అలాగే ఇది జీర్ణ ద్రవాల స్రావాన్ని పెంచుతుంది, ఇది కడుపులో ఆహారాన్ని విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. పోషకాల శోషణను పెంచుతుంది. ఇంకా, ఇది కడుపు జూన స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది, ఇది సాధ్యమైనంత ఉత్తమమైన జీర్ణక్రియకు అవసరం. ఎఉప్పునీరు తాగడం వల్ల నిర్విషీకరణ లక్షణాలు ఉండవచ్చు, ఇది చెమట ద్వారా మీ శరీరం నుండి విషపూరిత సమ్మేళనాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. అదనంగా, ఉప్పునీరు మూత్రపిండాలు , కాలేయాలను సక్రియం చేస్తుంది, ఇది శరీరం వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుంది. ఇది మొత్తం ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరుస్తుందట.

# చలికాలంలో పెరుగు తినవచ్చా..!

చలికాలం నెమ్మదిగా మొదలవుతోంది. అయితే చలికాలంలో చాలామంది అనేక రకాల చిట్కాలను ఉపయోగిస్తూ ఉంటారు. ఆరోగ్య విషయంలో అలాగే అందం విషయంలో రకరకాల విషయాలను ఫాలో అవుతూ ఉంటారు. ముఖ్యంగా చలికాలంలో చర్మం జుట్టు వంటివి నిర్జీవంగా మారుతూ ఉంటాయి.అలాగే చలినుంచి మనల్ని మనం రక్షించుకోవాలి. ఈ సీజన్ లో వేడివేడి పదార్థాలు తినడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. సీజన్ మారినప్పుడల్లా మనం తినే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. చాలామంది చలికాలంలో పెరుగు తినడానికి ఆలోచిస్తూ ఉంటారు. మరి ఇంతకీ చలికాలంలో పెరుగు తినవచ్చా తినకూడదా? ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పెరుగులో ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. పెరుగు చెడు బ్యాక్టీరియాను తొలగించి మంచి బ్యాక్టీరియా సంఖ్యను పెంచుతుంది. దీనిలో ఎన్నో రకాల విటమిన్లు, ప్రోటీన్లు, మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటివి ఎక్కువ మొత్తంలో ఉంటాయి. చలికాలంలో పెరుగును తినకూడదట. ఎందుకంటే ఇది శ్లేష్మం, ఇతర గ్రంథుల స్రావాన్ని పెంచుతుంది. అంతేకాదు సైనసైటిస్, ఆస్తమా, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం వంటి సమస్యలను కూడా పెంచుతుందని చెబుతున్నారు. అందుకే ఈ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండాలని, పెరుగును రాత్రిపూట అస్సలు తినకూడదని చెబుతున్నారు. కాగా పెరుగులో మన గట్ కు అవసరమైన మంచి బ్యాక్టీరియా పుష్కలంగా ఉంటుంది. ఇది పులియబెట్టబడుతుంది. కాబట్టి పెరుగుతో పాటు పులియబెట్టిన ఆహారాలను తింటే మన రోగనిరోధక శక్తి పెరుగుతుందట.



# మీరు అతిగా తింటున్నారా..?



నేడు దేశవ్యాప్తంగా దీపావళి పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు. వెలుగులు, ఆనందాల పండుగ మనందరికీ చాలా ప్రత్యేకమైనది. దీపావళి పండుగ వచ్చిందంటే చాలు ఇళ్లలో రకరకాల రుచికరమైన వంటకాలు తయారవుతాయి. ఈ రుచికరమైన వంటల కోసం అత్యాశ చాలా గొప్పది. చాలాసార్లు మనం అతిగా తింటాం. అతిగా తినడం వల్ల మన బరువు పెరగడమే కాకుండా అనేక వ్యాధులకు కూడా ఆహ్వానం పలికినట్లు అవుతోంది. కాబట్టి దీపావళి సందర్భంగా అతిగా తినకుండా ఏం చేయాలో తెలుసుకుందాం. దీపావళి రోజున మీ ఆహారంపై శ్రద్ధ వహించండి. నెమ్మదిగా తినండి. హడావుడిగా తినడం వల్ల తెలియకుండానే అవసరానికి మించి తినాల్సి వస్తుంది.దీపావళికి చాలా రకాల వంటకాలు తయారుచేస్తారు. అన్నీ ఒకేసారి తినే బదులు కొద్దికొద్దిగా తినండి. మీరు ప్రతి రెండు గంటలకు కొద్దిగా తినవచ్చు.దీపావళి సందర్భంగా నీరు ఎక్కువగా తాగండి. నీరు తాగడం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. మీరు తక్కువ తింటారు. ఇది కాకుండా నీరు మీ జీర్ణవ్యవస్థను కూడా ఆరోగ్యంగా ఉంచుతుంది.దీపావళి సమయంలో స్వీట్లతో పాటు పండ్లు, ఇతర వస్తువులను తినండి. దీనితో మీరు అవసరమైన పోషకాలను పొందుతారు. మీరు అతిగా తినకుండా ఉంటారు.దీపావళి సమయంలో కూడా క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. వ్యాయామం చేయడం వల్ల మీ ఆకలి తగ్గుతుంది. మీ జీర్ణవ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది.తినేటప్పుడు ఆహారంపై మాత్రమే దృష్టి పెట్టండి. టీవీ చూస్తూనో, మొబైల్ వాడుతూనో తింటే తెలియకుండానే ఎక్కువ తింటారు. దీపావళి ప్రధాన ఆకర్షణ స్వీట్లు. కానీ వాటిని తక్కువ పరిమాణంలో తినండి. లేకుంటే అది ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుంది. దీపావళి రోజున భోజనం చేయడమే కాకుండా స్నేహితులు, కుటుంబ సభ్యులతో కూడా గడపవచ్చు. ఇది ఆహారం నుండి మీ దృష్టిని మళ్లిస్తుంది. మీరు అతిగా తినకుండా ఉంటారు.

# పరగడుపున పచ్చి మొలకలు తింటే ఏం జరుగుతుందో మీకు తెలుసా?



మొలకెత్తిన గింజల వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మన అందరికీ తెలిసిందే. వీటిని తరుచుగా తీసుకోవడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అందుకే వైద్యులు కూడా వీటిని తినమని చెబుతూ ఉంటారు. మొలకెత్తిన గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఈ గింజల్లో విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ బి 1, విటమిన్ బి6, విటమిన్ కె వంటివి ఎక్కువ ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే వీటిలో పీచు, ఫోలేట్, ఒమేగా త్రీ, కొవ్వు ఆమ్లాలు కూడా పుష్కలంగా ఉంటాయి. అందుకే రోజువారి డైట్ లో వీటిని ఉపయోగించమని చెబుతుంటారు. వీటిని తినటం వల్ల జీర్ణ క్రియ మెరుగుపడటంతో పాటుగా బ్లడ్ షుగర్ లెవెల్స్ కూడా అదుపులో ఉంటాయట. గుండె జబ్బులు రాకుండా కాపాడుతాయని, అయితే వీటిని మనకి నచ్చినట్లుగా తినటం వలన ఫుడ్ పాయిజన్ జరిగే ప్రమాదం కూడా ఉందని చెబుతున్నారు. పచ్చి మొలకలలో హానికరమైన బ్యాక్టీరియా ఉండడం వలన 12 నుంచి 72 గంటలు దాటిన తర్వాత ఈ పచ్చి మొలకలు తింటే ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశం ఉంటుందట. దీని వలన అతిసారం, కడుపునొప్పి, వాంతులు వంటివి కలుగుతాయి. పచ్చి మొలకలని డైరెక్ట్ గా తినటానికి చాలామందికి ఇబ్బందిగా ఉంటుంది, వాటిని కొద్దిగా నూనెలో వేడి చేయడం వలన వాటిలోని బ్యాక్టీరియా చనిపోతుంది. నూనెలో వద్దనుకుంటే ఉప్పు నీటిలో ఐదు నుంచి పది నిమిషాలు ఉడకబెట్టాలి. ఈ విధంగా మొలకలను వాడటం వలన మీ జీర్ణవ్యవస్థలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవట. అంతేకాకుండా మీ జీర్ణ వ్యవస్థ మరింత మెరుగ్గా పోషకాలను గ్రహిస్తుందని చెబుతున్నారు. అయితే మొలకెత్తిన గింజలు తినే విషయంలో ఇంకా ఎటువంటి సందేహాలు ఉన్నా వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని చెబుతున్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
GENERAL NEWS
జనరల్ న్యూస్

# ఎన్ఆర్ఐలకు అర్థం చెప్పిన మంత్రి లోకేశ్

## లక్షలు పెట్టుకొని ఎన్నికలకు అభినందనీయం

**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** ఇటీవల జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రెండు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి టిక్కెట్ కొనుక్కొని వచ్చి మరీ ఓటేశారని అభినందించారు. కొందరు ఏడాదిపాటు ఏపీలోనే ఉండి సేవలందించారని మెచ్చుకున్నారు. ఎన్నికల్లో 175కి 175 అన్నవారి ముఖాలు మాడిమసైపోయాయని, ఈ గెలుపు ప్రపంచంలో ఉన్న తెలువారందరిది అని లోకేశ్ అన్నారు. ఈ మేరకు అమెరికాలో గురువారం మాట్లాడారు. ఎన్నారైలు అంటే ఎంతో నమ్మకమై న భారతీయులు అని మంత్రి నారా లోకేశ్ కొత్త అర్థం చెప్పారు. "అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అని అంటారు. కానీ నేను మాత్రం ఎప్పుడూ మిమ్మల్ని ఎంఆర్ఐలు అనే అనుకుంటా. కానీ ఎంఆర్ఐ అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీ జోష్, ఎనర్జీ చూస్తుంటే నేను అట్లాంటాలో ఉన్నానా?. అమలాపురంలో ఉన్నానా? అనే డౌట్ వస్తోంది. మీరు దేశాన్ని, రాష్ట్రాన్ని ప్రేమిస్తారు. అమెరికాలో ఉన్నా మీ మనసంతా రాష్ట్రం వైపే ఉంటుంది. రాష్ట్రం బాగుండాలి, అభివృద్ధి చెందా లి అని కోరుకుంటారు. అందుకే మీరు మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సంపాదించిన రూపాయిలో 10 పైసలు సొంతగడ్డకు ఖర్చు పెడుతు న్నారు" అని కొనియాడారు. అట్లాంటా సమీపం లోని



కుమ్మింగ్‌లో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించాను. ఈ సందర్భంగా హెలికాప్టర్ పైనుంచి మంత్రి మీద పూలవర్షం కురిపించి ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు అభిమానం చాటుకున్నారు. ఈ సం దర్భంగా జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. "ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ ఆశయ సాధనకు తెలుగుదేశం పార్టీ కృషి చేస్తోంది. గత ప్రభుత్వంలో చేయని తప్పునకు బాబుగారిని జైలులో బంధించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారంతా ఎన్ఆర్ఐలతో సహా రోడ్డెక్కి ఆందోళనలు చేశారు. ఆ సమయంలో మీరు ఇచ్చిన మద్దతు మాకు కొండంత బలాన్ని చ్చింది" అని నారా లోకేశ్ పేర్కొన్నారు.

### రెడ్‌బుక్‌లో రెండో అధ్యాయం మొదలు...

ఇక వారం రోజుల అమెరికా పర్యటనలో రాష్ట్రా న్ని ప్రమోట్ చెయ్యడానికి అవిశ్రాంతంగా ఇన్వెస్ట ర్స్‌ని కలిశానని లోకేశ్ చెప్పారు. "నిర్విరామంగా ఇన్వెస్టర్లతో సంప్రదింపులు జరిపాను. కానీ ఈ రోజు మిమ్మల్ని చూసిన తరువాత నాకు కిక్ వచ్చింది. ఎన్ఆర్ఐలు కూడా సైకో జగన్ బాధితు లే. రెడ్ బుక్‌లో ఒక చాప్టర్ అయిపోయింది. రెండోది ఓపెన్ అయింది. గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారంతో త్వరలో మూడో చాప్టర్ తెరవబోతున్నా. అతి పెద్ద వ్యవస్థలో కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయి. మా దృష్టికి తెస్తే సరిచేసుకుంటాం. మీకు ఉన్న సమస్యలు కొన్ని నా దృష్టికి తీసుకొచ్చారు. వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తా. తెలుగువారు ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఎదగాలన్నది బాబుగారి ఆశ యం. ఎన్ఆర్ఐలు ఏపీలో పెట్టుబడి పెట్టండి, మీకు అండగా నిలిచే బాధ్యత నాది. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకె ళ్తాం" అని మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు.



# ఎల్ఏసీ వద్ద స్వీట్లు పంచుకున్న సైనికులు

**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** దీపావళి సందర్భంగా వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి పలు సరిహద్దు పాయింట్ల వద్ద భారత, చైనా సైనికులు స్వీట్లు పంచుకున్నారు. తూర్పు లద్దాఖ్‌లోని దెప్సాంగ్, దేమ్‌చుక్ ప్రాంతాల నుంచి సైన్యాల ఉపసంహరణ ప్రక్రియ కొలిక్కి రావడం వల్ల గురువారం ఉదయం మిఠాయిలు అందించుకున్నారు. ఈ విషయా న్ని ఆర్మీ వర్గాలు తెలిపాయి. "దీపావళి సందర్భంగా ఎల్ఏసీ వెంబడి అనేక సరిహద్దు పాయింట్ల వద్ద భారత్, చైనా సైనికులు స్వీట్లను ఇచ్చిపుచ్చుకున్నారు. అక్టోబర్? 25న మొదలైన బలగాల ఉపసంహరణ ప్రక్రియ బుధవారంతో పూర్తయ్యింది. పెట్రోలింగ్ విధి విధానాలను ఖరారు చేసేందుకు క్షేత్రస్థాయిలో స్థానిక కమాండర్ల మధ్య చర్చలు కొనసాగు తున్నాయి. వారే పెట్రోలింగ్ పద్ధతులను నిర్ణయిస్తారు" అని ఆర్మీ వర్గాలు వెల్లడించా యి. మరోవైపు, వాస్తవాధీన రేఖ వెంబడి భారత్-చైనా బలగాల ఉపసంహరణ పూ-ర్తయిందని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ఇంతకు మించిన పురోగతిని భారత్ కోరుకుంటోందని, అందుకు కొంత సమయం పట్టొచ్చని చెప్పారు. వాస్తవాధీన రేఖ వెంబడి కొన్ని ప్రాంతాల్లో ఉన్న వివాదాలను పరిష్కరించుకునేందుకు ఇరు దేశాలు దౌత్య, సైనిక స్థాయిలో చర్చలు జరిపాయని వెల్లడించారు. చాలా విషయాల్లో ఇరు దేశాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2020 జూన్‌లో గల్వాన్ లోయలో ఇరుదేశా ల సైన్యాల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణ నేపథ్యంలో భారత్-చైనా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ తర్వాత ప్రతిష్టంభనను తొలగించేందుకు ఇరు దేశాల మధ్య పలుమార్లు దౌత్య, కమాండర్ స్థాయి చర్చలు జరిగాయి. వాటి ఫలితంగా ఇప్పటికే కొన్ని ప్రాంతాల నుంచి బలగాలను ఉపసంహరించగా ఘర్షణల కేంద్రమైన దెప్సాంగ్, దేమ్‌చుక్ వద్ద మాత్రం బలగాలు కొనసాగుతూ వచ్చాయి. అలా నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ ఇటీవల వాస్తవాధీన రేఖ వెంబడి గస్తీ పునఃప్రారంభంపై ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది.



# ఉచిత బస్సు ప్రయాణంపై కీలక ప్రకటన

### సంక్రాంతి లోపల మహిళలకు బస్సులో ఫ్రీ ప్రయాణం

**నంద్యాల, నవంబర్ 1 :** ఏపీలో మహిళలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉచిత బస్సు ప్రయాణంపై రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. దీపం పథకం మొదలుకానున్న నేపథ్యంలో మరో పథకంపై మంత్రి గుడ్ న్యూస్ చెప్పారు. సంక్రాంతి లోప ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని వెల్లడించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగం గా ఇప్పటికే పెంచిన పింఛన్లను పంపిణీ చేస్తున్నామని.. ఇక దీపం పథకాన్ని మొదలు పెడుతున్నామని తెలిపారు. అలాగే సంక్రాంతి లోపల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉ చితంగా ప్రయాణం చేసే చర్యలు తీసుకుంటామని ప్రక టిం ఓచారు. ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్నో పరిశ్ర మలు తీసుకొస్తున్నామన్నారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేని జగన్.. చంద్రబాబు ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేని జగన్ ఎన్ని మాటలు చెప్పినా జనం నమ్మరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా ప్రభుత్వానికి ప్రజల మద్దతు సంపూర్ణం గా ఉందని తెలిపారు. ప్రతిపక్ష హోదా కూడా దక్కని జగన్ ఏవేవో ఊహించుకొని మాట్లాడుతున్నారన్నారు. రెండు రోజులు ఏపీలో.. ఆరు రోజులు బెంగళూరు ప్యాలె స్‌లో ఉండే జగన్‌కు ప్రజల గురించి ఏం తెలుసు అంటూ మంత్రి బీసీ జానార్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# దీపావళి సందర్భంగా గాలిలో తగ్గిన నాణ్యత

**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** దేశవ్యాప్తంగా దీపావళి పండుగను అక్టోబర్ 31న ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఇదే సమయంలో అనేక ప్రాంతాల్లో ప్రజలు బాణాసంచాను పెద్ద ఎత్తున పేల్చారు. దీంతో అనేక చోట్ల వాయు కాలుష్యం మరింత పెరిగింది. ప్రధానంగా ఢిల్లీతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్ర స్థాయికి చేరుకుంది. అనేక ప్రాంతాల్లో 350 దాటేసింది. ఢిల్లీలో కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకుని బాణసంచా కాల్చడం నిషేధించారు. అయినప్పటికీ ఢిల్లీ ఎన్‌సీఆర్‌లో అనేక మంది బాణాసంచా కాల్చారు. ఈ క్రమంలో ఢిల్లీతోపాటు దాని పరిసర ప్రాంతాల్లో గాలి విషపూరితంగా తయారైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో నవంబర్ 1న ఉదయం 6 గంటలకు గాలి నాణ్యత 395గా ఉండటం విశేషం. ఆనంద్ విహార్, సరితా విహార్‌లలో అత్యధికంగా నమోదైంది. అలీపూర్‌లో సగటు గాలి నాణ్యత 318, అశోక్ విహార్‌లో 359, అయా నగర్‌లో 324, బవానాలో 366, టెర్మినల్ 3లో 339, పురంలో 382, ద్వారక, 371లో, నార్త్ క్యాంపస్ 340, పంజాబీ బాగ్‌లో 380 స్థాయిలో నమోదైంది. ఈ క్రమంలోనే అక్కడి ప్రాంతాల ప్రజలు కళ్ల మంట సమస్యను ఎదుర్కొన్నారు.

# బతికున్న వ్యక్తిని పోస్టుమార్టానికి తీసుకెళ్లిన వైద్యులు

### ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్ మెడికల్ కాలేజీలో ఘటన

**లక్నో, నవంబర్ 1 :** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు మరణించాడనుకుని పోస్టుమార్టం పరీక్షలకు సిద్ధమయ్యారు వైద్యులు. తీరా స్ట్రెచర్‌పై శవ పరీక్షలు చేసే రూమ్‌లోకి తీసుకెళ్లగా యువకుడు బతికున్నట్లు తేలడం వల్ల అంతా ఒక్కసారిగా షాక్ గురయ్యారు. ఈ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్ మెడికల్ కాలేజీలో జరిగింది. మేరఠ్‌లోని గోట్కా గ్రామానికి చెందిన షగుణ్ శర్మ తన సోదరుడు ప్రిన్స్‌తో కలిసి బైక్‌పై ఖతౌలీ వైపు వెళ్తున్నాడు. అంతలో వేగంగా వస్తున్న వాహనం షగుణ్ శర్మ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సోదరులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. రోడ్డుపై వెళ్తున్న వారు అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. దీంతో ఘటనాస్థలికి చేరుకుని అంబులెన్స్ క్షతగాత్రులిద్దర్ని సీహెచ్‌సీకి తరలించింది. అయితే షగుణ్ శర్మ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండడం వల్ల అతడిని మేరఠ్ మెడికల్ కాలేజీకి తరలించాలని వైద్యులు సూచించారు. వైద్యుల సూచన మేరకు షగుణ్ శర్మ కుటుంబసభ్యులు అతడిని మేరఠ్ మెడికల్ కాలేజీకి తరలించారు. అక్కడ వైద్యులు షగుణ్‌కు చికిత్స అందించారు. ఆ తర్వాత షగుణ్ చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం పరీక్షల కోసం షగుణ్ మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పంచనామా చేసే వైద్యుడు ఒక్కసారి షగుణ్‌ను



పరీక్షించారు. అప్పుడు షగున్ ఊపిరి పీల్చుకుంటున్నట్లు ఆయన గుర్తించారు. అప్పుడు షగుణ్‌లో కదలిక వచ్చి తాను బతికే ఉన్నానని వైద్యుడితో చెప్పాడు. దీంతో ఒక్కసారి షాక్ అయిన వైద్యులు, షగున్ బతికే ఉన్నాడని మెడికల్ కాలేజీ ఉన్నతాధికారులు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అలాగే షగుణ్‌ను ఎమర్జెన్సీ వార్డుకు తరలించారు. షగుణ్ బతికే ఉన్నాడని తెలియడం వల్ల ఆయన కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఘటన మేరఠ్ మెడికల్ కాలేజీలో కలకలం సృష్టించింది. దీంతో విచారణకు ఆదేశించారు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఆర్సీ గుప్తా. నిర్లక్ష్యానికి పాల్పడినవారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరోవైపు, ఈ ఘటనపై సరూప్‌పుర్ పోలీసుల సైతం కేసు నమోదు చేసుకున్నారు.

# హరి రామజోగయ్య మరో లేఖాస్త్రం

**అమరావతి, నవంబర్ 1 :** గోదావరి జిల్లాల అభివృద్ధి పట్టదా అంటూ మాజీ ఎంపీ, రాజకీయ విశ్లేషకుడు చేగొండి హరి రామజోగయ్య మరో లేఖాస్త్రం సంధించారు. ఈ సారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్దేశించి లేఖ రాశారు. గోదావరి జిల్లాలో అభివృద్ధిపై అందులో ప్రస్తావించారు. అలాగే నరసాపురం - కోటిపల్లి రైల్వే లైన్, కోనసీమలో పెట్రోలియం అనుసంధాన పరిశ్రమలు, వంతెన నిర్మాణాలు, రాజమండ్రి ఎయిర్‌పోర్టుకు అంతర్జాతీయ హోదా ఇలా పలు అంశాలను ప్రస్తావని మాజీ ఎంపీ లేఖ రాశారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పలు విమర్శలు గుప్పించారు. గోదావరి జిల్లాల అభివృద్ధి పట్ల గత వైసీపీ ప్రభుత్వంలానే నేటి ఎన్డీఏ ప్రభుత్వం కూడా అలక్ష్యం వహిస్తోందని హరిరామ జోగయ్య మండిపడ్డారు. పలు అంశాలలో గోదావరి పరివాహ ప్రాంతంలో అభివృద్ధి చేపట్టవచ్చునంటూ మాజీ ఎంపీ సూచించారు. ఉభయగోదావరి జిల్లాలలో టెంపుల్ టూరిజం, పర్యాటక రంగం అభివృద్ధి పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. నరసాపురం- కోటిపల్లి రైల్వే లైన్ పూర్తి చేయడంతో పాటు నరసాపురం - మచిలీపట్నం వరకు కొత్త రైల్వే నిర్మాణ ప్రతిపాదన చేయాలన్నారు. అంతర్వేది డ్రెడ్జింగ్ హార్బర్ కోనసీమలో పెట్రోలియం అనుసంధాన పరిశ్రమలు ఏర్పాటు కావాలని తెలిపారు.

కాకినాడ జిల్లాలో దారుణం

# రెండు కుటుంబాల మధ్య ఘర్షణ ముగ్గురు మృతి

**అమరావతి, నవంబర్ 1 :** ఏపీలోని కాకినాడ జిల్లాలో దారుణం జరిగింది. జిల్లాలోని కాజులూరను మండలం శలపాకలో రాత్రి రెండు కుటుంబాల మధ్య జరిగిన ఘ-ర్షణలో ముగ్గురు మరణించారు. ఈ ఘర్షణలో కత్తులతో దాడులకు దిగడంతో బత్తుల రమేష్, బత్తుల చిన్ని, బత్తుల రాజు మృతి చెందగా, బత్తుల శ్రీనుకు తీవ్రగాయాలు కావడంతో అతడిని ఆస్పత్రికి తరలించారు. మహిళ విషయంలో తలెత్తిన వివాదం హత్యలకు దారితీసిందని పోలీసులు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత పాటిల్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ముందు జాగ్రత్తగా గ్రామంలో పోలీసులను మోహరించారు. గొల్లపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

**తిరుమల, నవంబర్ 1 :** ఏడుకొండలస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయాయి. టీబీసీ గెస్ట్‌హౌస్ వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,987 మంది భక్తులు దర్శించుకోగా 20,902 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు మొక్కుల ద్వారా సమర్పించుకున్న కానుకల ద్వారా శ్రీవారికి రూ. 2.66 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# అనలాగ్ స్పేస్ మిషన్‌ను ప్రారంభించిన ఇస్రో

### ఇస్రో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ ఇదే
### బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు సన్నాహాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** భారత అంతరిక్ష సంస్థ ఇస్రో తొలి అనలాగ్ స్పేస్ మిషన్‌ను లద్దాఖ్ లేహ్‌లో ప్రారంభించింది. హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్, ఆకా స్పేస్ స్టూడియో, లడఖ్ విశ్వవిద్యాలయం, ఐఐటీ బాంబే, లడఖ్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో ఈ మిషన్ చేపట్టింది. మిషన్‌లో భాగంగా ఇస్రో లేహ్‌లో ఓ స్పేస్‌ను సృష్టిస్తుంది. ఇందులో మరో గ్రహంలో పరిస్థితులు ఎలా ఉంటాయో అలాగే ఉంటాయి. దాంతో భూమికి దూరంగా ఉన్న ప్రదేశాల్లోని బేస్ స్టేషన్లలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు ఇస్రో సన్నాహాలు చేయనున్నది. ఇస్రో లేహ్‌లో ప్రారంభించిన తొలి భారీ అనలాగ్ మిషన్ మిషన్ ఇదే. అంతరిక్షం, ఏదైనా ఖగోళ వస్తువు తరహాలో వాతావరణం, పర్యావరణాన్ని పోలి ఉంటుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా శాస్త్రవేత్తలు తీర్చిదిద్దుతుంటారు. అందులో వ్యోమగాము లకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. రాబోయే రోజుల్లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కీలకమైన మిషన్లు చేపట్టనున్న విషయం తెలిసిందే. ఇందులో కీలకమైన మిషన్ గగన్‌యాన్. ఇందులో మిషన్‌లో తొలిసారిగా అంతరిక్షం లోకి వ్యోమగాములను పంపబోతున్నది. ఈ పరిస్థితుల్లో



అనలాగ్ మిషన్ కీలకంగా మారనున్నది. రాబోయే కాలంలో వ్యోమగా ములకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. లద్దాఖ్‌లోని వాతావరణ పరిస్థితు లు కొంత వరకు చంద్రుడు, మార్స్ పరిస్థి తులను పోలి ఉంటాయి. చల్లని, పొడి వాతావరణం, ఎక్కువ ఎత్తు ఉండడంతో ఇక్కడి నుంచి దీర్ఘకాలిక అంతరిక్ష మిషన్ల కోసం సన్నాహాలకు ఉపయుక్తంగా ఉండనున్నది. అనలాగ్ మిషన్‌లో పాల్గొనేవారంతా ఇతర గ్రహాలు, స్పేస్‌షిప్‌ల్లో ఉండే పరిస్థితులు అనుభవిస్తారు. భవిష్యత్‌లో ఇక్కడే అంతరిక్ష యాత్రకు సిద్ధం కానున్నారు. నిర్వహణ, మానసిక స్థితిని సైతం శాస్త్రవేత్తలు పర్యవేక్షించనున్నారు.

# మహారాష్ట్రలో ఎలాంటి గ్యారంటీలను అమలు చేయడం లేదు

- గ్యారంటీల అమలుతో రాష్ట్రం దివాలే
- మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, నవంబర్ 1 :** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక ప్రకటన చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు, ఏడు అంటూ ఎలాంటి గ్యారంటీలూ ప్రకటించడం లేదని స్పష్టం చేశారు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలని.. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుందని వ్యాఖ్యానించారు. విలేకరులతో ఖర్గే మాట్లాడుతూ.. 'త్వరలో జరగబోయే మహారాష్ట్ర ఎన్నికల్లో 5, 6, 10, 20 ఇలా ఏ ఒక్క హామీలను ప్రకటించడం లేదు. బడ్జెట్ ఆధారంగా హామీలు ప్రకటించాలి. లేదంటే రాష్ట్రం దివాలా పరిస్థితికి చేరుతుంది. ప్రణాళికా రహిత విధానం ఆర్థిక ఇబ్బందులకు దారి తీస్తుంది. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే.. భవిష్యత్తు తరాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రోడ్లు వేసేందుకు కూడా డబ్బు లేకపోతే.. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడతారు. ప్రభుత్వం విఫలమైతే భవిష్యత్తు తరానికి చెడ్డపేరు తప్ప మరొకటి మిగలదు'



అంటూ ఎన్నికల హామీలపై ఖర్గే వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు పలు హామీలను ఇస్తున్న విషయం తెలిసిందే. కర్ణాటకలో ఐదు గ్యారంటీలతో, తెలంగాణలో ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చింది. అయితే, గ్యారెంటీల పేరుతో ఆకర్షించి ఓట్లు వేయించుకున్న ఆ పార్టీ ఇప్పుడు ఉచిత పథకాలను అమలు చేయలేక చేతులెత్తేస్తున్నది. కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన నెల రోజులకే ఆడంబరంగా ప్రారంభించిన ఉచిత బస్సు పథకానికి ఏడాదిన్నరకే మంగళం పాడేందుకు సిద్ధమైంది. ఈ పథకాన్ని నిలిపేసేం దుకు ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టినట్లు సమాచారం. తెలంగాణలో సైతం ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో హస్తం పార్టీ విఫలమవుతోందని విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా రాబోయే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హామీలపై కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





# కష్టాల్లో టీమిండియా

## 86 పరుగులకే 4 వికెట్లకు కోల్పోయిన భారత్
## మళ్లీ తక్కువ పరుగులకు అవుట్ అయిన కోహ్లీ, రోహిత్





న్యూజిలాండ్‌తో మూడో టెస్ట్‌లోనూ టీమిండియా బ్యాటింగ్ కష్టాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పేలవ బ్యాటింగ్‌తో సిరీస్ చేజార్చుకున్న టీమిండియా.. ఆఖరి మ్యాచ్‌లోనే అదే తడబాటు కొనసాగిస్తోంది. 8 బంతులు.. 6 పరుగుల వ్యవధిలో టీమిండియా మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. న్యూజిలాండ్ బౌలర్ల ధాటికి తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 19 ఓవర్లలో 4 వికెట్లకు 86 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(18), యశస్వి జైస్వాల్ (30), నైట్ వాచ్ మ్యాన్ మహమ్మద్ సిరాజ్(0), విరాట్ కోహ్లీ (4) దారుణంగా విఫలమయ్యారు. క్రీజులో శుభ్‌మన్ గిల్(38 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 31 బ్యాటింగ్)తో పాటు రిషభ్ పంత్(1 బ్యాటింగ్) ఉన్నాడు. న్యూజిలాండ్ బౌలర్లలో ఆజాజ్ పటేల్ రెండు వికెట్లు తీయగా.. మ్యాట్ హెన్రీ ఓ వికెట్ పడగొట్టాడు. అంతకుముందు న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగులకు ఆలౌటైంది. విల్ యంగ్(138 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), డారిల్ మిచెల్(129 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(5/65), వాషింగ్టన్ సుందర్(4/81) న్యూజిలాండ్ పతనాన్ని శాసించగా.. ఆకాశ్‌దీప్ ఓ వికెట్ తీసాడు. రవీంద్ర జడేజా(5/65) ఐదు వికెట్లతో సత్తా చాటాడు. అతనికి తోడుగా వాషింగ్టన్ సుందర్(4/81) నాలుగు వికెట్లు తీయడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 235 పరుగులకు ఆలౌటైంది. న్యూజిలాండ్ బ్యాటర్లలో విల్ యంగ్(138 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 71), డారిల్ మిచెల్(129 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 82) హాఫ్ సెంచరీలతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత పేసర్ ఆకాశ్‌దీప్ ఓ వికెట్ తీసాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. ఓపెనర్ డెవాన్ కాన్వే(4)ను ఆకాశ్ దీప్ వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. క్రీజులోకి వచ్చిన విల్ యంగ్‌తో మరో ఓపెనర్ టామ్ లాథమ్ ఆచితూచి ఆడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని వాషింగ్టన్ సుందర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ కాసేపటికే క్రీజులోకి వచ్చిన రచిన్ రవీంద్ర(5)ను కూడా సుందర్ క్లీన్ బౌల్డ్ చేసి పెవిలియన్ చేర్చాడు. దాంతో 72 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కివీస్ కష్టాల్లో పడింది. క్రీజులోకి వచ్చిన విల్ యంగ్, డారిల్ మిచెల్ పూర్తిగా డిఫెన్స్‌కు పరిమితమయ్యారు. దాంతో కివీస్ 92/3 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కు వెళ్లింది. రెండో సెషన్‌లో ఈ జోడీ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఓపికగా ఆడుతూ.. వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. ఈ క్రమంలో విల్ యంగ్ 94 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో డారిల్ మిచెల్ సైతం సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన ఈ జోడీని రవీంద్ర జడేజా విడదీసాడు. విల్ యంగ్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి నాలుగో వికెట్‌కు నమోదైన 87 పరుగుల భాగస్వామ్యానికి తెరదించాడు. అదే ఓవర్‌లో టామ్ బ్లండెల్(0)ను జడేజా క్లీన్ బౌల్డ్ చేసి డకౌట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ కాసేపటి గ్లేన్ ఫిలిప్స్(7) కూడా క్లీన్ బౌల్డ్ చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు డారిల్ మిచెల్ 90 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇక న్యూజిలాండ్ 192/6 స్కోర్‌తో టీ బ్రేక్‌కు వెళ్లింది. మూడో సెషన్ ఆరంభంలోనే ఇష్ సోదీ(7)ని జడేజా వికెట్ల ముందు బోల్తా కొట్టించగా.. సెంచరీ దిశగా సాగిన డారిల్ మిచెల్‌ను సుందర్ పెవిలియన్ చేర్చాడు. మ్యాట్ హెన్రీ(7)ని క్లీన్ బౌల్డ్ చేసిన జడేజా ఐదు వికెట్ల ఘనతను అందుకోగా.. ఆజాజ్ పటేల్(1)ను సుందర్ ఔట్ చేసి న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.




## విపరీతమైన టి20 క్రికెట్ షెడ్యూల్ వల్ల
# ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడి

- బెంగళూరు, పూణే లో అందుకే ఓడిపోయాం..
- టీమ్ ఇండియా కోచ్ గౌతమ్ గంభీర్ సంచలన వ్యాఖ్యలు

బెంగళూరు, పూణే టెస్టులలో టీమిండియా ఓడిపోవడం పట్ల గౌతమ్ గంభీర్ తొలిసారిగా నోరు విప్పాడు. వరుసగా రెండు టెస్టులలో ఓడిపోవడం వెనుక ఉన్న కారణాలు వెల్లడించాడు..' విపరీతమైన టి20 క్రికెట్ షెడ్యూల్ వల్ల ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. వారు అలుపు అనేది లేకుండా క్రికెట్ ఆడుతున్నారు. అది అంతిమంగా ఆటగాళ్లపై ప్రభావం చూపించింది. టెస్ట్ క్రికెట్ లో భారత ఆటగాళ్లు ప్రతిభ చూపించకపోవడానికి ప్రధాన కారణం అదే. ప్రపంచ వ్యాప్తంగా టి20 క్రికెట్ కు విపరీతమైన ఆదరణ పెరిగింది. దీంతో ఆటగాళ్లు కూడా ఒకింత సందేహంలో కూరుకుపోయారు. ఫలితంగా వారు టెస్ట్ క్రికెట్ ఆడలేకపోతున్నారు. దూకుడుగా ఆడే క్రమంలో వికెట్ కాపాడుకునేందుకు ప్రయత్నించడం లేదు. అయితే ఇది మంచి పరిణామం కాదు. త్వరలో భారత ఆటగాళ్లకు వికెట్ కాపాడుకోవడం ఎలాగో అర్థమవుతుంది. ఇకపై ఆటగాళ్లు దూకుడుగా కాకుండా, సంయమనంతో ఆడతారని భావిస్తున్నా. కష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు బ్యాటర్లు దూకుడు తగ్గించుకోవాలి. నిదానంగా ఆడేందుకు ప్రయత్నించాలి. అప్పుడే జట్టుకు విజయావకాశాలు ఉంటాయని" గౌతమ్ గంభీర్ వ్యాఖ్యానించాడు. స్పిన్ బౌలింగ్ ను ఎదుర్కోవడంలో భారతీయ బ్యాటర్లు తేలిపోతున్నారు. ఇటీవల పూణే టెస్టులో అది తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ముంబై టెస్ట్ ప్రారంభానికి ముందు గౌతమ్ గంభీర్ ఆధ్వర్యంలో సుమారు 30o స్పిన్ బౌలర్లతో బౌలింగ్ చేయించారు.. ముఖ్యంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి వారు రోజంతా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు.. బంతిని విభిన్న ప్రదేశాలలో వేస్తూ బ్యాటర్లకు కఠినమైన సవాళ్లు విసిరారు. అయితే విరాట్, రోహిత్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయడంతో గౌతమ్ గంభీర్ సానుకూల దృక్పథాన్ని వ్యక్తం చేశాడు. ఇక ప్రస్తుతం ముంబై వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో టాస్ గెలిచిన న్యూజిలాండ్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. ఐదు వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. విల్ యంగ్ 71, మిచెల్ 50లి టాప్ స్కోరర్లు గా నిలిచారు. వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా చెరో రెండు వికెట్లు పడగొట్టాడు. ఆకాష్ దీప్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. ముంబై మైదానాన్ని కూడా స్పిన్ వికెట్ కు అనుకూలంగా రూపొందించడంతో.. స్పిన్ బౌలర్లే వికెట్లు పడగొట్టారు. అయితే న్యూజిలాండ్ ఆటగాళ్లు మిచెల్, యంగ్ దూకుడుగా ఆడటంతో న్యూజిలాండ్ మెరుగైన స్కోర్ చేసింది. ముఖ్యంగా వాషింగ్టన్ సుందర్ నిప్పులు చెరిగే విధంగా బౌలింగ్ చేస్తున్నాడు. అయితే ఈ మ్యాచ్ లోనూ రవిచంద్రన్ అశ్విన్ తేలిపోయాడు. పెద్దగా ప్రభావం చూపించలేకపోతున్నాడు.


# చరిత్ర సృష్టించిన జడేజా!




వాంఖడే వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా రికార్డు నెలకొల్పాడు. టెస్టుల్లో భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన అయిదో ఆటగాడిగా చరిత్రకెక్కాడు. ఇషాంత్ శర్మ, జహీర్ ఖాన్‌లను 311 వికెట్ల టెస్టు రికార్డును అధిగమించాడు. కివీస్ తొలి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్లు పడగొట్టి ఈ ఘనత సాధించాడు. అత్యధిక వికెట్లు సాధించిన ఆటగాళ్ల జాబితాలో అనిల్ కుంబ్లే (619 వికెట్లు-132 టెస్టులు), రవిచంద్రన్ అశ్విన్ (533 వికెట్లు- 105 టెస్టులు), కపిల్ దేవ్ (434 వికెట్లు- 131 టెస్టులు), హర్భజన్ సింగ్ (417 వికెట్లు- 103 టెస్టులు), రవీంద్ర జడేజా (314 వికెట్లు- 77 టెస్టులు) టాప్-5లో ఉన్నారు. జహీర్ ఖాన్ 92 టెస్టుల్లో 311 వికెట్లు సాధించగా, ఇషాంత్ శర్మ 105 టెస్టుల్లో ఈ మార్క్‌ను అందుకున్నాడు. కాగా, టెస్టుల్లో ఓ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లను సాధించడం జడేజాకు 14వ సారి. జడేజాతో పాటు వాషింగ్టన్ సుందర్ కూడా నాలుగు వికెట్లతో చెలరేగడంతో న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 63.5 ఓవర్లలో 235 పరుగులకు ఆలౌటైంది. డారిల్ మిచెల్ (82బీ 129 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు), విల్ యంగ్ (71బీ 138 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధశతకాలు సాధించారు. కెప్టెన్ టామ్ లాథమ్ (28బీ 44 బంతుల్లో, 3 ఫోర్లు), గ్లెన్ ఫిలిప్స్ (17బీ 28 బంతుల్లో, 1 ఫోర్) పరుగులు చేశారు. మిగిలిన బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కు పరిమితమయ్యారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ ఆదిలోనే వికెట్ కోల్పోయింది. డెవాన్ కాన్వే (4)ను ఆకాశ్ దీప్ ఔట్ చేశాడు. వన్‌డౌన్‌లో వచ్చిన విల్ యంగ్‌తో కలిసి టామ్ లాథమ్ ఇన్నింగ్స్ చక్కదిద్దాలని ప్రయత్నించాడు. కానీ వీరిద్దరి 44 పరుగుల భాగస్వామ్యానికి సుందర్ తెరదించాడు. ఆ తర్వాత వచ్చిన రచిన్ రవీంద్రను సుందర్ బోల్తాకొట్టించాడు. అనంతరం వికెట్ల వేటను జడేజా మొదలుపెట్టాడు. ఒకే ఓవర్‌లో రెండు వికెట్లను రెండు సందర్భాల్లో తీసి న్యూజిలాండ్‌ను జడ్డూ కోలుకోలేని దెబ్బతీశాడు.

## తెలుగువాడిగా సన్‌రైజర్స్ హైదరాబాద్
# జట్టుకే ఆడాలనుకున్నా
### యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి

తెలుగువాడిగా తెలుగు రాష్ట్రాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకే ఆడాలనుకున్నానని యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి తెలిపాడు. ఈ క్రమంలోనే రూ. 6 కోట్ల తక్కువ రిటెన్షన్‌కు ఒప్పుకున్నానన్నాడు. ఇతర జట్ల నుంచి మంచి ఆఫర్స్ వచ్చినా.. కెరీర్ ఆరంభంలో తనపై నమ్మకం ఉంచి అవకాశాలు ఇచ్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆడాలనుకున్నానని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2025 మెగా వేలానికి సంబంధించిన రిటెన్షన్ జాబితాను సన్‌రైజర్స్ హైదరాబాద్ గురువారం ప్రకటించింది. అందరూ ఊహించినట్లుగానే విధ్వంసకర వికెట్ కీపర్ హెన్రీచ్ క్లాసెన్‌తో పాటు కెప్టెన్ ప్యాట్ కమిన్స్, విధ్వంసకర ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిలను సన్‌రైజర్స్ హైదరాబాద్ రిటైన్ చేసుకుంది. హెన్రీచ్ క్లాసెన్‌ను రూ. 23 కోట్ల భారీ ధరకు రిటైన్ చేసుకున్న ఆరెంజ్ ఆర్మీ.. ప్యాట్ కమిన్స్, అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లను రూ. 14 కోట్లకు అట్టిపెట్టుకుంది. సంచలన ప్రదర్శనతో టీమిండియా స్టార్‌గా ఎదిగిన నితీష్ కుమార్ రెడ్డిని మాత్రం రూ. 6 కోట్లకే రిటైన్ చేసుకుంది. నితీష్ కుమార్ రెడ్డి వేలంలోకి వచ్చి ఉంటే సునాయసంగా రూ. 10 కోట్లకు పైగా పలికేవాడు. కానీ అతను రూ. 6 కోట్ల రిటెన్షన్‌కు ఒప్పుకోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. తక్కువ ధర రిటెన్షన్‌కు ఒప్పుకోవడానికి గల కారణాన్ని నితీష్ కుమార్ రెడ్డి తాజాగా వెల్లడించాడు. ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడుతూ.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ అందించిన అవకాశాలు.. ఆ జట్టు అభిమానుల అండతోనే తాను ఈ స్థాయికి చేరానని తెలిపాడు. వారిని మరింత అలరించేందుకే తక్కువ ధర అయినా రిటెన్షన్‌కు ఒప్పుకున్నానని వివరించాడు.'సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడటం నాకెంతో గర్వకారణం. తెలుగు మాట్లాడే వ్యక్తిగా.. నేను నా ప్రాంతానికి ప్రాతినిథ్యం వహించడం, సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడటం గొప్పగా భావిస్తాను. ప్రైజ్ ట్యాగ్ నాకు అనవసరం. నా ఫోకస్ అంతా అత్యుత్తమ ప్రదర్శనతో జట్టును గెలిపించడంపైనే ఉంది. ఇతర ఫ్రాంచైజీల నుంచి నాకు చాలా ఆఫర్స్ వచ్చాయి. కానీ ఇతర ఫ్రాంచైజీలకు ఆడాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు మాత్రమే ఆడాలనుకున్నాను.



విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
Movie Time మూవీ టైమ్



# సంక్రాంతికి టపాసులు పేలుద్దాం



తిరుమల, నవంబర్ 1 (ఆర్ఎన్ఎ) : 'ఎఫ్ 2', 'ఎఫ్ 3' చిత్రాల సక్సెస్ తర్వాత విక్టరీ వెంకటేశ్ – దర్శకుడు అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. శ్రీవేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు దీనిని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టైటిల్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రానికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే పేరు ఖరారు చేశారు. దీనికి సంబంధించిన పోస్టర్ విడుదల చేసి, 2025లో సంక్రాంతి పండుగకు సినిమాను రిలీజ్ చేయబోతున్నాం అని తెలిపారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా సిద్ధమవుతోంది. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనిల్ రావిపూడి వెంకటేశ్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2 చిత్రం 2019 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొచ్చింది. తదుపరి సరిలేరు నీకెవ్వరూ' చిత్రాన్ని 2020 సంక్రాంతికి విడుదల చేశారు. మూడేళ్ల తర్వాత మళ్లీ ఆయన చిత్రం సంక్రాంతికి రానుంది. ఈ సినిమా గురించి దర్శకుడు అనిల్ రావిపూడి ట్వీట్ చేశారు. "ప్రేక్షకుల ఆశీస్సులు, సపోర్ట్‌తో మరోసారి సంక్రాంతి రాబోతున్నాం. ఈసారి సంక్రాంతికి మరింత థ్రిల్, ఫన్‌ను అందించబోతున్నాం. ఈ సారి నవ్వుల టపాసులు సంక్రాంతికి పేలుద్దాం" అని పేర్కొన్నారు.

## వరుస ప్రాజెక్ట్స్‌తో దూసుకుపోతున్న సమంత

ఒకప్పుడు టాలీవుడ్ లో స్టార్ లీగ్ లో ఉన్న ఈ ముద్దుగుమ్మ ఈ మధ్య కొన్ని హెల్త్ ప్రాబ్లమ్స్ కొన్ని రోజు బ్రేక తీసుకోవడం వల్ల కొద్దిగా గ్యాప్ వచ్చింది సామ్‌కు .. అయితే ఇప్పుడు ప్రస్తుతం ఈ బ్యూటీ బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తుంది. అయితే తాను బాలీవుడ్ ఎంట్రీ కోసం ఇద్దరు దర్శకుల హెల్ప్ తీసుకుంటున్నారు. వాళ్ల కాంపౌండ్‌లోనే వరుస ప్రాజెక్ట్స్ కమిట్ అవుతున్నారు సామ్. ఒకప్పుడు స్టార్ లీగ్‌లో కనిపించిన.. ఈ మధ్య స్లో అయ్యారు. హెల్త్ ఇష్యూస్ కారణంగా బ్రేక్ తీసుకున్న ఈ బ్యూటీ తరువాత బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తున్నారు. తన నార్త్ జర్నీకి ఇద్దరు దర్శకుల హెల్ప్ తీసుకుంటున్నారు. వాళ్ల కాంపౌండ్‌లోనే వరుస ప్రాజెక్ట్స్ కమిట్ అవుతున్నారు సామ్. సమంత ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసిన ప్రాజెక్ట్ ది ఫ్యామిలీ మ్యాన్ 2. అప్పటి వరకు సౌత్ ల్లో జస్ట్ గ్లామర్ హీరోయిన్‌గా మాత్రమే ఉన్న సామ్, ఈ షోలో బోల్డ్ సీన్స్‌లో నటించారు. నార్త్ ఎంట్రీలో బోల్డ్ ఇమేజ్ సమంతకు బాగానే హెల్ప్ అయ్యింది. అందుకే అదే టీమ్‌తో వరుస ప్రాజెక్ట్స్ చేస్తున్నారు సామ్. ఆల్రెడీ ది ఫ్యామిలీ మ్యాన్ 3లోనూ సమంత కనిపించబోతున్నారన్న హింట్ ఇచ్చారు మేకర్స్. ది ఫ్యామిలీ మ్యాన్ 2 తెరకెక్కించిన రాజ్ అండ్ డీకేనే, త్వరలో రిలీజ్‌కు రెడీ అవుతున్న సిటాడెల్ హనీ బన్నీకి కూడా దర్శకులు. హాలీవుడ్‌లో సూపర్ హిట్ అయిన సిటాడెల్‌ను ఇండియన్ నేటివిటికీ తగ్గట్టుగా మార్చి తెరకెక్కించారు రాజ్ అండ్ డీకే. ప్రజెంట్ రక్త బ్రహ్మాండ్ అనే భారీ వెబ్ సిరీస్‌ను రూపొందిస్తున్నారు రాజ్ అండ్ డీకే. పీరియాడిక్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సిరీస్‌లో ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ షోలో సమంత యువరాణిగా కీలక పాత్రలో నటించబోతున్నారు. ఇలా వరుసగా రాజ్ డీకే కాంపౌండ్‌లోనే నటిస్తుండటంతో సమంత ఇక సౌత్‌కు గుడ్ బై చెప్పేసినట్టేనా అన్న చర్చ జరుగుతోంది.

## దీపావళికి మరో హిట్టు కొట్టిన నయన్ సారిక


దీపావళి పండక్కి థియేటర్లలో నాలుగు లు విడుదలయ్యాయి. ఎలాంటి అంచనాలు లేకుండా ఆడియన్స్ ముందుకు వచ్చిన ఈ చిత్రాలన్నీ ఇప్పుడు సూపర్ హిట్ టాక్ అందుకుంటున్నాయి. అందులో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన క మూవీ ఒకటి. ఇందులో కథానాయికగా నటించింది నయన్ సారిక. నార్నే నితిన్ నటించిన ఆయ్ లో పల్లవి అనే పల్లెటూరి అమ్మాయి పాత్రలో కనిపించి తెలుగు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన హీరోయిన్ నయన్ సారిక. అందం, అభినయంతో వెండితెరపై మాయ చేసింది ఈ ముద్దుగుమ్మ. సక్సెస్ దక్కించుకున్న ఈ వయ్యారికి తెలుగులో ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రస్తుతం యంగ్ హీరో కిరణ్ అబ్బవరం 'క' చిత్రం అక్టోబర్ 31న ఈ గ్రాండ్‌గా విడుదలైంది. తెల్లవారుజామున ఫస్ట్ షో నుంచి ఈ చిత్రానికి పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. ఈ చిత్రం క్లైమాక్స్ అదిరిపోయిందంటూ నెట్టింట బ్లాక్ బస్టర్ హిట్ క అనే హ్యాష్ ట్యాగ్ ట్రెండ్ అవుతుంది. దీంతో రెండో తోనూ హిట్టు కొట్టింది నయన్ సారిక. అంతకు ముందు తెలుగులో ఆనంద్ దేవరకొండ నటించిన గంగం గణేశా చిత్రంలో కథానాయికగా కనిపించి ఆకట్టుకుంది నయన్ సారిక. ఈ చిత్రంలో మోడ్రన్ అమ్మాయిగా కనిపించింది. ఆ తర్వాత ఆయ్ చిత్రంలో ట్రెడిషనల్‌గా కనిపించింది. ఇక ఇప్పుడు క లో చాలా పద్ధతిగా.. మరింత అందంగా కనిపించింది. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ కావడంతో ఈ లో తన పాత్ర కోసం సావిత్రి గారి లుక్ రిఫరెన్స్ గా తీసుకున్నారని ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది నయన్ సారిక.



## లండన్‌లో ప్రియాంక దీపావళి వేడుకలు

బాలీవుడ్ నటి, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా దీపావళి పండుగను ఘనంగా జరుపుకున్నారు. తన భర్త నిక్ జొనాస్‌తో కలిసి ఫ్రెండ్స్, ఫ్యామిలీ మెంబర్స్‌తో వేడుకలను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి హాలీవుడ్ స్టార్స్, ఫ్రెండ్స్‌కు ప్రత్యేకంగా పార్టీ ఇచ్చారు. లోని జింఖానా రెస్టారెంట్‌లో వీరు తమ ఫ్రెండ్స్‌కు ఈ పార్టీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా పీసీ సంప్రదాయ చీర కట్టులో మెరిశారు. సబ్యసాచి డిజైన్ చేసిన రెడ్ శారీలో ఎంతో అందంగా కనిపించారు. నిక్ సైతం సంప్రదాయ కుర్తా ధరించి ఆకట్టుకున్నారు. పార్టీ సందర్భంగా తమ ఫ్రెండ్స్‌కు వీరు ఇండియన్ స్వీట్స్‌ను గిఫ్ట్‌గా అందించినట్లు తెలుస్తోంది. పీసీ దివాళీ పార్టీకి సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.





## ఊహకందని రాజమౌళి కథ

ఏ సినిమాకైనా కథే బలం. అందుకే మూవీ రిలీజ్ అయ్యే వరకు స్టోరీ ఏంటో రివీల్ కాకుండా జాగ్రత్త పడుతుంటారు మేకర్స్. కొందరు దర్శకులైతే స్టోరీ లైన్ ఏంటో రివీల్ చేసేందుకు కూడా ఇష్టపడరు. అయితే దర్శకధీరుడు ఎస్-ఎస్ రాజమౌళి మాత్రం దీనికి పూర్తి విభిన్నమనే చెప్పాలి. సినిమా సెట్స్ మీదకు వెళ్లకముందే కథ చెప్పేస్తాడు జక్కన్న. హీరోతో కలసి ప్రెస్ మీట్ పెట్టి మరీ తాము ఏం తీయబోతున్నామో వివరిస్తాడు. సినిమా కథ ఎలా సాగుతుంది, చిత్రం నుంచి ఏమేం ఆశించొచ్చో ముందే చెప్పేసి అందుకు తగ్గట్లుగా ఆడియెన్స్‌ను ప్రిపేర్ చేస్తాడు. కథ ఏంటనేది చెప్పినా కళ్లుచెదిరే విజువల్స్, అదిరిపోయే యాక్షన్ సీక్వెన్స్‌లు, సంభ్రమాశ్చర్యాలకు గురిచేసే గ్రాఫిక్స్, అద్భుతమైన మేకింగ్‌తో థియేటర్లకు వచ్చిన ప్రేక్షకుల్ని సీట్లకు కట్టిపడేస్తాడు రాజమౌళి. రాజమౌళిలా స్టోరీ ముందే చెప్పి ఆడియెన్స్‌ను బిగ్ స్క్రీన్స్‌కు రప్పించడం, ఒకవేళ వచ్చినా మూడు గంటల పాటు కళ్లు తిప్పుకోకుండా ఎంటర్‌టైన్ చేయడం అంత ఈజీ కాదు. అందుకే ఇతర దర్శకుల కంటే జక్కన్న ఎంతో స్పెషల్ అనే ముద్ర వేయించుకున్నాడు. వరుస పాన్ ఇండియా హిట్స్‌తో దూసుకెళ్తున్న దర్శకధీరుడు ఇప్పుడు సూపర్‌స్టార్ మహేష్ బాబుతో తెరకెక్కించనున్న 29 చిత్రం పనుల్లో బిజీగా ఉన్నాడు. నిత్యం వార్తల్లో నిలుస్తున్న ఈ ప్రాజెక్ట్ గురించి రాజమౌళి ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చాడు. ఒక్క ఫొటోతో మూవీ కథ ఏంటో చెప్పేశాడు.